జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 10 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 54 | పేజీలు: 21 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:09:36 వరకు నక్షత్రంధనిశ్ఠ - 24:50:46 వరకు కరణంకౌలవ - 15:09:36 వరకు, తైతిల - 27:24:43 వరకు పక్షంకృష్ణ యోగంబ్రహ్మ - 26:07:47 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మనీలాండరింగ్ కేసులో ఈడీ దూకుడు

**పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరా అరెస్ట్**

చండీఘడ్,మే9(ప్రజాజ్యోతి): మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పంజాబ్ పరిశ్రమల శాఖా మంత్రి సంజీవ్ అరోరాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం అరెస్టు చేసింది. మోసపూరిత జీఎస్టీ లావాదేవీలతో

మిగతా1 2లో..

## అనిల్ అంబానీ కార్యాలయాల్లో సీబీఐ సోదాలు

ముంబై,మే9(ప్రజాజ్యోతి): ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన కార్యాలయాల్లో సీబీఐ సోదాలు చేపట్టింది. అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ కంపెనీలైన రిలయన్స్ టెలికాం లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ÷నాన్స్ లిమిటెడ్, రిలయన్స్

మిగతా 2లో..

# బెంగాల్ సీఎంగా సువేందు అధికారి

- ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం
- ప్రమాణం చేయించి గవర్నర్ ఆర్ఎన్ రవి
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సీఎంలు హాజరు
- బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం
- అశేషంగా హాజరైన ప్రజలకు అభివాదం



కోల్‌కతా,మే9(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి

మిగతా 2లో..



# సిగ్నల్ ఫ్రీ సిటీ

- పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు
- సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి
- రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం



హైదరాబాద్,మే9(ప్రజాజ్యోతి): ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించుకున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

మిగతా 2లో..

## భూముల ధరల పెంపు నిర్ణయం

**రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్**

2 లో

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

- తమిళనాడు కొత్త సీఎంగా విజయ్
- విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు
- నేడు పది గంటలకు సీఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతు లేఖలు సమర్పణ.. గంటన్నరకు పైగా చర్చలు
- గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టీవీకే అధినేత
- 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన
- ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం



చెన్నై,మే9(ప్రజాజ్యోతి): తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్

మిగతా 2లో..

# కోమటిపల్లిలో రైల్వే సొరంగ మార్గం

- నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని
- పలు ప్రాజెక్టులకు మోడీ శంఖుస్థాపన
- నేడు ప్రధాని నరేంద్రమోదీ రాక
- నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు
- డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులపై నిషేధం
- 2వేలమంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు
- మల్కాజిగిరి డిసీపీ సుమతి వెల్లడి



వరంగల్,మే9(ప్రజాజ్యోతి): కాజీపేట రైల్వే సబ్ డివిజన్ పరిధిలోని మూడో లైన్, కోమటిపల్లి భూగర్భ రైల్వే సొరంగ మార్గాన్ని ప్రధాని నరేంద్రమోదీ హైదబాదాద్ నుంచి వర్చువల్‌గా ఆదివారం ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తర దక్షిణ భారతానికి ముఖ ద్వారమైన కాజీపేట రైల్వే జంక్షన్ సమీపంలోని కోమటిపల్లి వద్ద రైలు ట్రాఫిక్‌కు

మిగతా 12లో..



# కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

- అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమిటి?
- కేసీఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం
- రైతులంటే పట్టింపులేని సీఎం రేవంత్
- అకాల వర్షాలతో నష్టపోయినా చర్యలు లేవు

**బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు**

సిద్దిపేట,మే9(ప్రజాజ్యోతి): కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

మిగతా 12లో..

# 11 నుండి విద్యా వారోత్సవాలు

**జిల్లా కాలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**

హైదరాబాద్,మే9(ప్రజాజ్యోతి): 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యాశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు

మిగతా 12లో..



# సంపాదకీయం

## తమిళనాట భేతాళ ప్రశ్నలు ?

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయేడాలి.

# సిగ్నల్ ఫ్రీ సిటీ

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఆధునీకీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

# బెంగాల్ సీఎంగా సువేందు అధికారి



మొదటిపేజీ తరువాయి..

అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రజలకు సాష్టాంగ వందనం చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను చూసిన ప్రధాని మోదీ ముందుగా



ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహితుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం మోకాళ్లపై కూర్చుని, చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది.

తమకు మద్దతుగా నిలిచిన ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విధంగా తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. దాదాపు పదిహేనేళ్లు పశ్చిమ బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్న సువేందు అధికారి, ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. బెంగాల్‌లో బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించి ఏకంగా ముఖ్యమంత్రి అయిపోయారు.

## మనీలాండరింగ్ కేసులో ఈడీ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

రూ.100 కోట్ల నగదు అక్రమ రవాణా జరిగినట్టు ఆరోపణలు రావడంతో దర్యాప్తు ప్రారంభించిన ఈడీ తాజాగా మంత్రిని పీఎంఎల్ఏ చట్టం కింద అరెస్టు చేసింది. ఢిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్‌లోని మంత్రి సంజీవ్ అధికారిక నివాసం సహా మొత్తం ఐదు చోట్ల ఈడీ అంతకుముందు సోదాలు నిర్వహించింది. మంత్రికి సంబంధించిన వ్యక్తులు, కంపెనీల భవనాల్లో కూడా రెయిడ్స్ నిర్వహించిన అనంతరం మంత్రి సంజీవ్‌ను ఈడీ అరెస్టు చేసింది. ఈడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మంత్రికి సంబంధించిన వారు ఫేక్ కంపెనీల సాయంతో మొబైల్ ఫోన్ కొనుగోళ్ల పేరిట నకిలీ బిల్లులను సృష్టించారు. ఈ బిల్లుల సాయంతో అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, జీఎస్టీ రీఫండ్స్, ఇతర ఎగుమతి ఆధారిత ప్రయోజనాలను ÷-లకెయిమ్ చేసుకున్నారు. ఇలా అక్రమంగా వచ్చిన డబ్బును అక్రమంగా దుబాయ్‌కు పంపించి తిరిగి భారత్‌కు తీసుకొచ్చి మనీ లాండరింగ్‌కు పాల్పడినట్టు అధికారులు ఆరోపిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రి అరెస్టు ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఆప్ నేతలు మాత్రం మంత్రి సంజీవ్ అరెస్టును ఖండిస్తున్నారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల సాయంతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. ఈ ఈడీ రెయిడ్స్ ఉద్దేశం నల్ల ధనాన్ని వెలికి తీయడమో లేక ఇతర డాక్యుమెంట్స్‌ను వెలుగులోకి తేవడమో కాదు. బీజేపీలో చేరితే ఇవన్నీ పోతాయని రెయిడ్స్ ఎదుర్కొంటున్న వారికి ఒక సంకేతం పంపించడమే అసలు లక్ష్యం' అని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మీడియాతో అన్నారు.

## అనిల్ అంబానీ కార్యాలయాల్లో సీబీఐ సోదాలు

మొదటిపేజీ తరువాయి..

హోమ్స్ ÷నాన్స్ లిమిటెడ్‌లపై నమోదైన కేసులకు సంబంధించి ఈ సోదాలు జరిపినట్లు తెలుస్తోంది. బ్యాంక్ మోసం కేసు (శిజీనీ ÷బిసజీబీట ఇజీబ౹)లో ముంబయిలోని ఆయనకు సంబంధించిన 17 ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించినట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్




ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) శనివారం తెలిపింది. కంపెనీల డైరెక్టర్ల నివాసాలు మధ్యవర్తిత్వం వహించిన సంస్థల కార్యాలయాల్లోనూ సోదాలు జరుపుతున్నట్లు సీబీఐ అధికారులు వెల్లడించారు. ఒకే చిరునామా నుంచి పలు మధ్యవర్తి కంపెనీలు పనిచేస్తున్నట్లు గుర్తించామని.. దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయల మోసాలకు పాల్పడినట్లు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్‌పై ఇప్పటికే ఏడు కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే సీబీఐ ఇప్పటికే పలుమార్లు అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు చేపట్టింది.

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర




మొదటిపేజీ తరువాయి..

లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.

చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ అపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు.

దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్తలు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సమీపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది.పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయూఎంఎల్: 2 ఉన్నాయి.

## జాతీయ రహదారిపై మినీ ట్రక్కు బోల్తా.. ఒకరి మృతి..


నెల్లూరు,మే9(ప్రజాజ్యోతి): నెల్లూరు జిల్లాలో శనివారం రోడ్డు ప్రమాదం సంభవించింది. మర్రిపాడు మండలం చుంచులూరు సమీపంలోని 565వ నంబర్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న మినీ ట్రక్కు.. ప్రమాదవశాత్తు బోల్తా పడింది.

ఈ దుర్ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో పదిమంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## భూముల ధరల పెంపు నిర్ణయం

## రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్

హైదరాబాద్,మే9(ప్రజాజ్యోతి): భూముల ధరల సవరణ నిర్ణయంతో తెలంగాణలో రిజిస్ట్రేషన్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. స్థిరాస్తుల మార్కెట్ విలువ పెంచేందుకు కసరత్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో



విలువలు పెరగకముందే రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ప్రజలు చొరవ చూపుతున్నారు. ఈ నెల 12 నుంచి 15 వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అదనంగా పని చేయనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పనివేళలుగా ప్రభుత్వం నిర్ణయించింది. రిజిస్ట్రేషన్లకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీ నగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్వో, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ కార్యాలయాల్లో అదనపు పనివేళలు ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. అవసరమైతే మరింత సమయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది. స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించింది.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT PARIGI**
**O.S. No. 07 of 2025**

**Between:**
1. Pentala @ Harijan Ramchandraiah s/o late Pentala @ Harijan Ramaiah, age: 55yrs., Occ: Agrl., R/o H.No. 1-2 Kothapallyvillage, Chowdapur Mandal., Vikarabad District 509340.
2. Pentala @ Harijan Sailu S/o late Pentala @ HarijanRamaiah, age: 54yrs., Occ: Agrl.,
3. Pentala @ Harijan Channamma W/o late Pentala @ HarijanNarsimha, Age: 40, Occ: House wife.
4. Pentala @ Harijan srikanth s/o late Pentala @ HarijanNarsimha, age: 23.
5. Pentala@ Harijan Ravi S/o late Pentala @ Harijan Narsimha Age; 20 plaintiff 2 to 5 R/o H.No. 11-11-511/E/29 Shalivahana Nagar, Moosaram Bagh, VTC: Hyderabad, Hyderabad Disrict 500036

...Plaintiff

**AND**

1. Tahsildar/M.R.O, Chowdapur, Mandal, Vikarabad District.
2. All Concerned

...Defendant/Respondent

**NOTICE**

Notice is hereby given that the above suit is filed by the Plaintiffs seeking declaration of Legal Heirship in respect of Late Sri Pentala @ Harijan Ramaiah who expired on 16/12/2007

The Plaintiffs herein claim to be the legal heirs and successors of the deceased and have approached this Hon'ble Court seeking appropriate declaration.

Any person having objection, claim, right, title or interest regarding the legal heirship of the deceased is hereby called upon to appear before this Hon'ble Court either personally or through an Advocate on or before 25 /06/2026, failing which the matter will be heard and decided ex parte according to law.

**By Order of the Court**

**Place: Parigi, Date: 11/06/2026**

**Counsel for Plaintiffs**
**SHAHNAAZ**
**SYED KHALEEL**
**RAHATH HUSSAIN**

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

**ముఖ్యఅతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**





**బజార్హత్నూర్ మే 09, (ప్రజా జ్యోతి) :** బజార్హత్నూర్ మండల కేంద్రంలోని పిప్రి గ్రామంలో స్థానిక సర్పంచ్ కృష్ణకాంత్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ లబ్ధిదారులు సీతల విజయ సుమన్ గారి ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని పేర్కొన్నారు అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన గృహాల్లో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణకాంత్ రెడ్డి, గిర్నూర్ సర్పంచ్ ప్రియాంక భీమేష్, మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, సీనియర్ నాయకులు చిలుకూరి భూమన్న,గవ్వల దేవేందర్, డీసీసీ కార్యదర్శి కిషన్,బొజ్జ సాయన్న ,సురేష్,మారుతి,తాండ్ర వెంకటరమణ, ముకుంద్ రావు, బత్తు రవి, రాఘవ రెడ్డి, బెక్కం నర్సింలు, పద్మనాభన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం, సయ్యద్ సల్మాన్, శరత్,కిషోర్, సన్నీ,విష్ణు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవన్ ప్రమాణ్ యాప్‌లో సీఎంపీఎఫ్ఓ ఆప్షన్ లేదు..

**పెన్షనర్లు ఇలా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి**

**శుక్రవారం స్పందించిన సీఎంపీఎఫ్ అధికారులు**







**మంచిర్యాల, 9, మే (ప్రజా జ్యోతి) :** జీవన్ ప్రమాణ్ యాప్‌లో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) ఆప్షన్ కనిపించక పోవడంతో పెన్షన్ కొనసాగింపు, పునరుద్ధరణ కోసం లైఫ్ సర్టిఫికేట్ సమర్పణలో పెన్షనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ సమస్యపై సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎ.బుచ్చి ప్రసాద్ సిపిజిఆర్ఎఎంఎస్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా ధన్‌బాద్‌లోని సీఎంపీఎఫ్ కార్యాలయం శుక్రవారం స్పందించింది. కేంద్ర ప్రభుత్వ స్వయంప్రతిపత్తి, చట్టబద్ధ సంస్థల విభాగంలో తలెత్తిన కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా ప్రస్తుతం జీవన్ ప్రమాణ్ యాప్‌లో సీఎంపీ ఎఫ్ఓ ఆప్షన్ అందుబాటులో లేదని సీఎంపీఎఫ్ అధికారులు తెలిపారు. అయితే పెన్షనర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ విధానాన్ని అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎస్‌బీఐ బ్యాంక్ ద్వారా పెన్షన్ పొందుతున్న సీఎంపీఎఫ్ పెన్షనర్లు తమ హోమ్ బ్రాంచ్ లేదా సమీప ఎస్‌బీఐ శాఖలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలని సూచించారు. సంబంధిత శాఖ ధృవీకరించిన లైఫ్ సర్టిఫికేట్‌ను cmpf.pension@sbi.co.in" లేదా "sbi.000668@sbi.co.in" ఇమెయిల్ చిరునామాలకు పంపిన అనంతరం ధన్‌బాద్ మెయిన్ బ్రాంచ్‌కు పోస్టు ద్వారా పంపాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే ఎస్‌బీఐ యేతర బ్యాంకుల ద్వారా పెన్షన్ పొందుతున్న సీఎంపీఎఫ్ పెన్షనర్లు కూడా సమీప ఎస్‌బీఐ శాఖలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించవచ్చని అధికారులు పేర్కొన్నారు. సంబంధిత శాఖ కేవైసీ పత్రాలు లేదా ఈ-కేవైసీ ద్వారా ధృవీకరణ పూర్తి చేసి, పై ఇమెయిల్ చిరునామాలకు పంపిన అనంతరం ధన్‌బాద్ ప్రధాన శాఖకు పోస్టు ద్వారా పంపాలని సూచించారు. సీఎంపీఎఫ్ పెన్షన్ పంపిణీ బ్యాంకుగా ఎస్‌బీఐ వ్యవహరిస్తున్నం దున దేశంలోని ఏ ఎస్‌బీఐ శాఖలోనైనా సీఎంపీఎఫ్ పెన్షనర్ల లైఫ్ సర్టిఫికేట్ స్వీకరించబడుతుందని అధికారులు స్పష్టం చేశారు. జీవన్ ప్రమాణ్ యాప్‌లో సీఎంపీఎఫ్ఓ ఆప్షన్ మళ్లీ అందుబాటులోకి వచ్చే వరకు పెన్షనర్లు పై విధానాన్ని అనుసరించాలని కోరుతున్నామని తెలిపారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపించిన ఎ.బుచ్చి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలుపుతు న్నామని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫాస్టాగ్ చెక్ పోస్టులను ఎత్తివేయాలని బిజెపి రాస్తా రాకో



**జన్నారం, మే 9 (ప్రజాజ్యోతి) :** అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫాస్టాగ్ చెక్ పోస్ట్ లను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో తపాలాపూర్ చెక్ పోస్ట్ వద్ద శనివారం రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు జీ.మధుసూదన్ రావు మాట్లాడుతూ ఫాస్టాగ్ పేరుతో అటవీశాఖ అధికారులు వాహనదారుల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. జన్నారం మండలంలోని ఇంధనం పెల్లి, తపాలపూర్ వద్ద ఏర్పాటుచేసిన ఫాస్టాగ్ చెక్పోస్టును వెంటనే ఎత్తువేయాలని లేనియెడల ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అజ్మీరా బద్రీనాయక్, పోనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి, పార్టీ సీనియర్ నాయకులు కొంతం శంకరయ్య,సామల లక్ష్మీరాజం,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక"లో భాగంగా

## విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 9, (ప్రజాజ్యోతి) :** "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం, సీఎస్ రామకృష్ణారావు 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు ఏడు రోజుల పాటు ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల్లో పనుల శంకుస్థాపనలు, ఎస్ ఎస్ సి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రత్యేక విద్య శిబిరాల నిర్వహణ, వర్క్ షాప్ ల ఏర్పాటు, జయశంకర్ బడిబాట కార్యక్రమం, పోషకుల సమావేశాలు, విద్యా వేడుకల కార్యక్రమాలు నిర్ణిత ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలింపు చేపట్టాలని వివరించారు. తగినన్ని గన్ని సంచులు, లారీలు, తగినంతమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ వీసిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ భోజన్న, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి యజమానులు తమ ఇళ్లలో పనిచేసే వంట మనుషుల, సెక్యూరిటీ గార్డుల, డ్రైవర్‌ల, సహాయకుల వివరాలను

## తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలి

- నేపాల్‌కు చెందిన వర్కర్ల నియామకంలో ప్రత్యేక అప్రమత్తత అవసరం
- అనుమానస్పద ఘటనలు, భద్రతా సమస్యలు తలెత్తకుండా ముందస్తు సమాచారం
- సూచించిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్



**మే 9, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో నివసిస్తున్న ఇంటి యజమానులు తమ ఇళ్లలో పని చేయుటకు నియమించు కున్న వంట మనుషుల, సహాయకుల, డ్రైవర్‌ల, సెక్యూరిటీ గార్డుల వివరాలతో పాటు భవిష్యత్తులో నియమించుకోవాలనుకున్నా, ఆయా వ్యక్తుల పూర్తి వివరాలను స్థానిక సమీప పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా నమోదు చేయించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ అన్నారు. అదేవిధంగా తమ ఇళ్లలో లేదా భవనాలలో అద్దెకు గదులు ఇచ్చే యజమానులు కూడా అద్దెదారుల పూర్తి వివరాలను ముందస్తుగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి, పోలీసుల ద్వారా వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. జిల్లా ఎస్పీ నీతిక పంత్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో భద్రతా పరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని, ఇంటి పనులకోసం నియమించు కునే వ్యక్తుల వివరాలను ముందుగా పోలీస్ శాఖకు అందించడం ద్వారా అను మాదాస్పద ఘటనలు నివారించవచ్చని జిల్లా ఎస్పీ నీతిక పంత్ తెలియజేశారు.

## మొక్కల పెంపకంలో సింగరేణి నిధులను దుర్వినియోగం చేస్తున్న కాంట్రాక్టర్

**నిద్రవస్త్రాలో సింగరేణి అధికారులు, టీఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్**



**మే 9, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజజ్యోతి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో సింగరేణి నిధులతో 5వ ఇంకుల్లైన్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు పట్టణ సుందరీ కరణ అభివృద్ధిలో భాగం గా గత పది నెలల క్రితం రాజీవ్ రహదారి మధ్యలో సింగరేణి యాజమాన్యం నిధులతో మొక్కల పెంప కం నిర్వహించినప్పటికీ. సంబంధిత కాంట్రాక్టర్ పార్టీ నిధులను నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్య బట్టారు. సింగరేణి పర్యవేక్షణ అధికారి నిర్లక్ష్యం వల్ల 15 ఫీట్ల మొక్కకు కనీసం రెండు ఫీట్లు తవ్వకుండా మొక్క కు సమానంగా మట్టి సమాంతరంగా ఉండటం వల్ల నీళ్లు పట్టడం అవి రోడ్డు మీదకు వచ్చి వృధాగా పోతున్నాయి దీంతో ఆ మొక్కలు ఎదుగుదల ఆగిపోయి ఎండిపోతున్నాయి.ఈ యొక్క టెండర్లు పిలిచిన ఆఫీసరు కు చెట్లను పెట్టడం గురించి అనుభవం లేదా? కాంట్రాక్టర్ కు అనుభవం లేదా? మాకు మాత్రం అర్థం కావటం లేదని టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ అన్నారు. ఇలాంటి ఆలోచనాలు ఆఫీసరుకు రాలేదా? సూపర్వైజర్ కు రాలేదా? కాంట్రాక్టర్ కు రాలేదా? చెట్లు ఎండిపోతుంటే కూడా అధికారులు చూసుకుంటూ ఉంటే సింగరేణి నిధులను దుర్వినియోగం చేయడం అవుతుందని అన్నారు. సింగరేణి సంస్థ కు నష్టం జరుగుతున్నది.ఈనిర్లక్ష్యం వలన ఈ ప్రాంతంలోని ప్రజలకు ఏలాంటి ఉపయోగం లేదని అన్నారు. సింగరేణి నిధులకు నష్టము చేసిన వ్యక్తులు ఎవ్వరైనా బాధ్యులుగా ఉన్నారో సదరు కాంట్రాక్టర్ ను విచారించి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

రామగుండం మున్సిపాలిటీ కార్పొరేషన్ అధికారులు,లేదా సింగరేణి అధికారులు దీనిని పూర్తి స్థాయిలో విచారించి తగిన చర్య చేపట్టి సింగరేణి కి నష్టం కాకుండా చూసుకోవాలని తెలంగాణ రక్షణ సమితి పక్షాన డిమాండ్ చేశారు. నష్టపరిహారం కూడా ఎవరి దగ్గర వసూలు చేస్తారో ఎవరైతే నష్టం చేసిరో పూర్తిస్థాయిలో విచారించి 40 లక్షల రూపాయల వరకు 5వ ఇంక్లైన్ నుండి మున్సిపల్ కార్పొరేషన్ వరకు దాదాపుగా 60 శాతం చెట్లు చనిపోయి నాయి దీనిమీద విచారణ జరపాలని ఆర్జీవన్ జీఎం మున్సిపల్ కమిషనర్ ను తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ కోరారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఎల్లూరు గ్రామ పంచాయతీలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఎల్లూరు గ్రామ సర్పంచ్ చప్పిడి రవీందర్**



**మే 9, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో. జకవర్గంలోని పెంచికల్‌పేట్ మండలం ఎల్లూర్ గ్రామ పంచాయతీలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం గ్రామ సర్పంచ్ చప్పిడి రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రైతులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. దళారులకు పంటను అమ్ముకుని మోసపోవద్దని రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు సరైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ వంశీ, మాజీ సర్పంచ్ కుకిడే రాజేశ్వర్, సీఏ తులసిరామ్, ఐకెపి సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

### అధిక పని ప్రభావం ఒత్తిడి వల్లే

## ఆశా వర్కర్ నాయిని శకుంతల అకాల మరణం

- ఇదీ ముమ్మాటికి ప్రభుత్వ హత్యే, వీరి కుటుంబానికి 20లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి
- చెందిన ఆశ వర్కర్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి
- సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ వెలిశాల కృష్ణమాచారి



**మే 9 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని అచ్చెల్లి గ్రామ నివాసి చింతకుంట సబ్ సెంటర్ కు చెందిన ఆశా వర్కర్ నాయిని శకుంతల నిన్న ఆమె తన సొంత ఇంట్లో చనిపోవడం జరిగింది. ఈరోజు తన భౌతిక కాయం వద్దకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ వెలిశాల కృష్ణమాచారి నాయకులతో కలిసి పరామర్శించి నివాళులు నివాళులు అర్పించిన అనంతరం వెలిశాల కృష్ణమాచారి మాట్లాడు తూ... ఆశ వర్కర్ నాయిని శకుంతలతన అధిక పని ప్రభావం ఒత్తిడి వల్లే మరణించారని అన్నారు. ఇది ముమ్మాటి ప్రభుత్వ హత్యే అని అన్నారు. మృతి చెందిన ఆశా వర్కర్ నాయిని శకుంతల కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల ఎక్రేష్షియా చెల్లించాలని అన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. ఎండ తీవ్రత, అధిక పనిప్రభావం వలన ఆశా వర్కర్ నాయిని శకుంతల పని ఒత్తిడి వల్లే ఆమె మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు, ఆశా వర్కర్లకు. కనీస వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేపించే ప్రభుత్వాల వైఖరినీ దుయ్యబట్టారు. మృతురాలి కుటుంబానికి 20 లక్షల పరిహారం.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ఆశా వర్కర్ నాయిని శకుంతల మరణం ఈ జిల్లాలో తీరనిలోటని అన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని జరిగిన ఉద్యమంలో ఆమె కీలకపాత్ర పోషించారనీ అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సి.ఐ.టి.యు జిల్లా కమిటీ తరపున జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ, జిల్లా నాయకులు సరస్వతి, సిర్పూర్ (టి) మండల యూనియన్ నాయకులు కేసరా, కవిత, శాంత నిర్మలా, తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ భారత్ స్కీమ్‌తో మంచిర్యాల రైల్వే స్టేషన్‌కు కొత్త రూపు

**- ఆధునిక హంగులతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు - తెలంగాణలో ఎంపికైన 40 స్టేషన్లలో మంచిర్యాలకు ప్రత్యేక గుర్తింపు**







**మంచిర్యాల, 9, మే (ప్రజా జ్యోతి) :** భారతీయ రైల్వే ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" కింద మంచిర్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఉత్తర తెలంగాణలో కీలక రైల్వే కేంద్రంగా పేరొందిన మంచిర్యాల స్టేషన్ ఈ ప్రాజెక్ట్ ద్వారా పూర్తిగా ఆధునిక రూపును సంతరించుకోనుంది. ఇప్పటికే పలు దశల్లో పనులు ప్రారంభమవగా, రాబోయే రోజుల్లో ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్టేషన్ భవనాల ఆధునికీకరణ, ప్లాట్‌ఫాంల విస్తరణ, విశాలమైన వెయిటింగ్ హాల్స్, డిజిటల్ డిస్ప్లే బోర్డులు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, పార్కింగ్ సదుపాయాల విస్తరణతో పాటు దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. రైల్వే ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా మార్చే లక్ష్యంతో పనులు దశలవారీగా కొనసాగుతున్నాయి. దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద తొలుత 1275 రైల్వే స్టేషన్లను ఎంపిక చేయగా, అనంతరం ఆ సంఖ్యను 1338కు పెంచారు. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 స్టేషన్లు చోటు దక్కించుకోవడం విశేషం. మంచిర్యాలతో పాటు రామగుండం, పెద్దపల్లి జంక్షన్, వరంగల్, కాజీపేట్, కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, ఖమ్మం వంటి ప్రధాన స్టేషన్లు ఈ జాబితాలో ఉన్నాయి. ముఖ్యంగా మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ రద్దీగా ఉండే కేంద్రంగా గుర్తింపు పొందాయి. స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన సర్కిల్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ప్రతిరోజూ రైళ్ల రాకపోకల సమయంలో ద్విచక్ర వాహనాలు, కార్లు, జీపులు, ఆటోలు భారీ సంఖ్యలో స్టేషన్ వద్దకు చేరుకోవడంతో తీవ్ర రద్దీ నెలకొంటోంది. ఆ సమయాల్లో నడుచుకుంటూ వెళ్లే ప్రయాణికులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి కనిపిస్తోంది. స్టేషన్ సమీపంలోనే హెడ్ పోస్ట్ ఆఫీస్, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఉండగా, సుమారు ఒక కిలోమీటర్ దూరంలో మంచిర్యాల బస్టాండ్ ఉంది. స్టేషన్ ఎలివేషన్ ముందు నుంచి ఎడమవైపు వెళ్లే ప్రధాన రహదారిని "రైల్వే స్టేషన్ రోడ్"గా పిలుస్తారు. ఈ మార్గంలో అన్ని రకాల వ్యాపార దుకాణాలు, వాణిజ్య సముదాయాలు ఉండటంతో ఎప్పుడూ జనసంచారం ఎక్కువగానే ఉంటుంది. ముఖ్యంగా శ్రీరాంపూర్, నస్పూర్ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఇదే మార్గం గుండా రైల్వే స్టేషన్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రయాణికుల రాకపోకలను దృష్టిలో పెట్టుకొని అంబేద్కర్ విగ్రహం సమీపంలోని మలుపు వద్ద ఒకవైపు దుకాణాల ముందు భాగాన్ని తొలగించి రహదారిని వెడల్పు చేశారు. దీంతో వాహనాల రాకపోకలకు కొంత ఊరట లభించింది. అలాగే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా స్టేషన్ పరిసర రహదారులను కూడా విస్తరించి అభివృద్ధి చేసింది.



గతంతో పోలిస్తే పరిస్థితులు మెరుగుపడినప్పటికీ, పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్య, వాహనాల రద్దీ దృష్ట్యా భవిష్యత్తులో మరింత ప్రణాళికాబద్ధమైన చర్యలు అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో సివిల్ వర్క్స్, ప్లాట్‌ఫాం అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల విస్తరణ పనులు కొనసాగుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి. పనులు పూర్తయిన అనంతరం స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయని, జిల్లా ప్రజలకు అత్యాధునిక రైల్వే సేవలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు భావిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వేకు అధిక ఆదాయం తెచ్చిపెడుతున్న ప్రధాన స్టేషన్లలో మంచిర్యాల రైల్వే స్టేషన్ ఒకటిగా నిలుస్తోంది. అలాంటి స్టేషన్ అమృత్ భారత్ స్కీమ్ కింద అన్ని రకాల ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చెందుతుండటంపై ప్రయాణికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

పనులు పూర్తయిన తర్వాత మరింత విశాలమైన, సౌకర్యవంతమైన, ఆధునిక రైల్వే కేంద్రంగా మంచిర్యాల స్టేషన్ రూపుదిద్దుకుని ప్రయాణికులకు కొత్త అనుభూతిని అందించే రోజులు ఎంతో దూరంలో లేవని ప్రయాణికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామీణ నిరుద్యోగ యువతకు యూనియన్ బ్యాంక్ చేయూత

- ఉచిత శిక్షణలతో స్వయం ఉపాధికి మార్గం
- శిక్షణ అనంతరం ముద్రా రుణాలకు సహాయం

వనపర్తి, మే 9 (ప్రజాజ్యోతి):
జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ముందుకొచ్చింది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా వివిధ వృత్తి ఆధారిత ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఉపాధి దిశగా మార్గనిర్దేశం చేస్తోంది. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కనీసం పదో తరగతి అర్హత ఉన్న అభ్యర్థులు శిక్షణలకు దరఖాస్తు చేసుకోవచ్చని సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్ శనివారం తెలిపారు. శిక్షణ కాలమంతా ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. శిక్షణ పూర్తయిన అనంతరం స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన సలహాలు, మార్గదర్శకంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ముఖ్యంగా ముద్రా పథకం ద్వారా రుణాలు



పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం మగ్గం వర్క్ కోర్సుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక అవసరాలకు తగ్గ కోర్సులు యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని అనిల్‌కుమార్ సూచించారు. తక్కువ వ్యవధిలోనే శిక్షణ పూర్తి చేసి ఆదాయం పొందే అవకాశాలు ఈ కోర్సుల ద్వారా లభిస్తాయని తెలిపారు. మహిళలు, పురుషులు తమ ఆసక్తులకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు. సంస్థలో టైలరింగ్, మగ్గం వర్క్, సీసీ కెమెరా టెక్నీషియన్, ఫోటోగ్రఫీ & వీడియోగ్రఫీ, ఇమిటేషన్ జ్యువెలరీ తయారీ, కొవ్వొత్తులు–అగరబత్తుల తయారీ, హౌస్ వైరింగ్, ఎల్ఎంవీ కారు డ్రైవింగ్, ఎలక్ట్రిక్ మోటార్ రివైండింగ్, సెల్‌ఫోన్ రిపేర్ & సర్వీసింగ్, బ్యూటీ పార్లర్, రిఫ్రిజిరేటర్ & ఏసీ వర్క్, టూ వీలర్ మెకానిక్, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం వంటి అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వనపర్తి మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో సంప్రదించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 8522088978, 9885940945, 7981684174.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

- కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మే 9 (ప్రజాజ్యోతి):
రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం గోపాల్‌పేట మండలంలోని నర్సింగాయిపల్లి గ్రామంలోని మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నమోదు రిజిస్టర్లు, రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్, రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధాన్యం




తూకం, తరలింపు, చెల్లింపుల ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని ఇన్‌చార్జీలకు ఆదేశించారు. ధాన్యంలో తాలు, గడ్డి లేకుండా ప్యాడీ క్లీనర్లతో శుభ్రపరిచి తీసుకురావాలని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అకాల వర్షాల సమయంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం చేసి కేటాయించిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రబీ ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలి

- మిల్లర్లకు కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచన

వనపర్తి ప్రతినిధి, మే 9 (ప్రజాజ్యోతి):
2022–23 రబీ సీజన్‌కు సంబంధించిన వేలం ధాన్యం బకాయిలను ప్రభుత్వం నిర్దేశించిన 90 రోజుల గడువులోగా పూర్తిచేసి, ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రైస్ మిల్లర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను





వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. బకాయిలను పూర్తిచేసిన మిల్లర్లను డిఫాల్టర్ జాబితా నుంచి తొలగించి, వారికి తిరిగి ప్రభుత్వ ధాన్యం కేటాయింపులు పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డీఎం ఆంజనేయులు, రైస్ మిల్లర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి నామస్మరణతో మార్మోగిన ఆది శిలాక్షేత్రం

మల్దకల్ మే 09(ప్రజా జ్యోతి):
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులతో నిండిపోయి శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి నామస్మరణతో మార్మోగిపోయింది.అనేక ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామి వారికి దాసంగాలు సమర్పించారు.ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సత్రంలో అన్నదానం నిర్వహించారు.గద్వాల కోర్టు ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవాని సైదా నాయక్ అన్నదానం ఏర్పాటు చేయగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద అర్చకులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు



అన్నదానం చేశారు.ఈ సందర్భంగా అన్నదాతకు స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీతారాం రెడ్డి,చంద్రశేఖర రావు,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంజారా కార్పొరేషన్‌కు వెంటనే నియామకాలు చేయాలి

- సేవాలాల్ కార్పొరేషన్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి: శివనాయక్

వనపర్తి, మే 9 (ప్రజాజ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం పలు కార్పొరేషన్లకు చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లను నియమిస్తూ జి.ఓ.ఆర్.టి నెం.601 విడుదల చేయడం స్వాగతార్హమేనని, అయితే బంజారా సమాజానికి కీలకమైన సంత్ సేవాలాల్ బంజారా కార్పొరేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విచారకరమని బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్ పేర్కొన్నారు. బ్రాహ్మణ, వడ్డెర, మున్నూరుకాపు, యాదవ, వాల్మీకి బోయ తదితర కార్పొరేషన్లకు నియామకాలు చేపట్టిన ప్రభుత్వం, తెలంగాణలో



అధిక జనాభా కలిగిన బంజారా గిరిజన సమాజాన్ని ఎందుకు విస్మరిస్తోందో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. సంత్ సేవాలాల్ బంజారా కార్పొరేషన్ బంజారా యువత, మహిళలు, నిరుద్యోగులు, పేద కుటుంబాల అభివృద్ధికి కీలక వేదికగా నిలుస్తోందని తెలిపారు. అలాంటి కార్పొరేషన్‌ను పక్కన పెట్టడం సమంజసం కాదన్నారు. బంజారా సమాజానికి న్యాయం చేయాలంటే వెంటనే కార్పొరేషన్‌కు చైర్మన్, వైస్ చైర్మన్‌లను నియమించి, తగిన నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్లను పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా బంజారా సంఘాలతో కలిసి ఆందోళనలు చేపడతామని శివనాయక్ హెచ్చరించారు.

## రహదారులపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

ప్రమాదాలకు కారణమైతే చట్టపరమైన - చర్యలు తప్పవు : డీఎస్పీ వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్, మే 09
( ప్రజా జ్యోతి బ్యూరో )
రహదారులపై ధాన్యం ఆరబోయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని డీఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు.
జిల్లాలో కొంతమంది రైతులు, వ్యాపారులు రహదారులపై ధాన్యం ఆరబోస్తుండటంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యం సరిగా కనిపించక వాహనాలు అదుపుతప్పి



ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయని చెప్పారు. రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిర్దిష్ట కల్లాల్లో లేదా వ్యవసాయ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే ఆరబోసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు కోరారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతం చేయాలని తెలిపారు.రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వారంతా స్వీయ గణన పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.విద్యా వారోత్సవాలను







కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం కొనుగోలు,ఫార్మర్ రిజిస్ట్రీ, జనగణన (సెన్సస్),విద్యా వారోత్సవాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ,ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు.సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు ఒక్కరోజే గడువు మిగిలి ఉండటంతో ప్రక్రియను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ,తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.గద్వాల ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ 66 శాతం పూర్తైందన్నారు.పంచాయతీ కార్యదర్శుల సహకారంతో మిగిలిన ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తామని షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.అలాగే జనగణన కార్యక్రమంపై సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్లకు గూగుల్ మీట్ ద్వారా అవగాహన సమావేశాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్,వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,మార్కెటింగ్ శాఖ అధికారి పుష్పమ్మ,డీఆర్‌డీఓ ముషాహిదా బేగం,డీఐఈఓ హృదయరాజ్,డీఈవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉపాధి కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.

నారాయణపేట ప్రతినిధి మే 09 ప్రజా జ్యోతి
కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (డిన్నర్ ఈజీ ఎస్) జి రామ్ జి గా పేరు మార్పిడి చేయడంతోపాటు నిధులు కూడా తగ్గించిందని సిఐటియు జిల్లా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ లూ నచ్చడం లేదన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీరం చేస్తున్నది గతంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించేది కానీ నేడు నరేంద్ర మోడీ ప్రధాని గారి నాయకత్వం ఉన్న కేంద్ర మారిందన్నారు . రెండు పూటల ఫోటో విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. ఎండలో పనిచేస్తున్న కార్మికులకు తమ సంఘాల ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ పాకెట్లు కూలీలకు పంపిణీ చేశారు డీహైడ్రేషన్ నుంచి శరీరాన్ని కాపాడుకోవాలని కూలీలకు సూచన





కార్యదర్శి బండమీది బలరాం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెగారి దస్తప్ప విమర్శించారు .శనివారం రోజు నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామ శివారులో ఉపాధి పథక పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు నేడు కేంద్రం ప్రభుత్వం నడుపితున్న పాలకులుకు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యంగ నిర్మాత ప్రభుత్వం 60 శాతం నిధులు మాత్రమే తాను భరించి 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని తన బాధ్యతలు నుంచి చేతులు దులుపుకున్నది అన్నారు .కోలతల తో సంబంధం లేకుండా కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫేస్ క్యాప్సిరింగ్ రెండు పూటలు చేయడం కార్మికుల పాలిట నరకప్రాయంగా చేశారు ఈ కార్యక్రమం లో డి వై ఎఫ్ ఐ నాయకులు చుక్క గోవిందు గోటూరు మల్లేష్ క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా నాయకులు డి కృష్ణయ్య లు మాట్లడారు ఉపాధికూలీలు చెవుల భగవంతుడు ఎడిరింటి భగవంతు,చెవుల నరేష్,బల్ల దస్తప్ప కూర వెంకటప్ప తదితరులు ఉన్నారు

## డిజిటల్ స్వీయ గణనకు ప్రజలు ముందుకు రావాలి

- జన గణన 2027 స్వీయ గణనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం – ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

మహబూబ్‌నగర్, మే 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
జన గణన 2027లో భాగంగా అమలు చేస్తున్న డిజిటల్ స్వీయ గణన ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శనివారం తన క్యాంపు కార్యాలయంలో పాల్గొని ల్యాప్‌టాప్ ద్వారా స్వయంగా వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఆన్‌లైన్ పోర్టల్ సెల్ఫ్ ఎనుమరేషన్ పోర్టల్ ద్వారా తన వ్యక్తిగత, కుటుంబ వివరాలను నమోదు చేసిన కలెక్టర్, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో స్వీయ గణనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జన గణన ప్రక్రియను సులభతరం చేయడం, పారదర్శకంగా నిర్వహించడం లక్ష్యంగా



డిజిటల్ స్వీయ గణన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలు వెబ్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. మే 10వ తేదీ వరకు స్వీయ గణన చేసుకునేందుకు అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని
వినియోగించుకోవాలని సూచించారు. కేవలం 15 నిమిషాల్లో జన గణన ప్రక్రియను పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి జారీ అవుతుందని తెలిపారు. ప్రభుత్వం నియమించిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటికి వెళ్లి వివరాలను ధృవీకరిస్తారని, ఆ సమయంలో ప్రజలు తమ ఎస్ ఈ ఐ డి నంబర్‌ను తెలియజేయాలని సూచించారు. ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్న ప్రజలకు కూడా ఈ విధానం ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ తెలిపారు.
స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని సూచించిన కలెక్టర్, ప్రజల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. దేశ అభివృద్ధి, ప్రణాళికల రూపకల్పనలో జన గణన కీలక పాత్ర పోషిస్తుందని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల సొంతింటి కల సాకారం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, మే 9 (ప్రజాజ్యోతి):
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చిన్నమందడి గ్రామానికి చెందిన కురుమయ్య మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా రేకుల ఇల్లు, మట్టి మిద్దెల్లో ఇబ్బందులు ఎదుర్కొన్నా



నని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.5 లక్షల విలువైన ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో తమ కుటుంబానికి సొంతింటి కల నెరవేరిందని తెలిపారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో సొంతింటి కోసం ఎన్నో కష్టాలు పడ్డ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ద్వారా అండగా నిలుస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ పత్రాలు తీసుకొని ఎంపీడీవో ఆఫీస్ కి రాగలరు

ఎంపీడీవో సుదర్శన్



నారాయణపేట ప్రతినిధి మే 09
ప్రజా జ్యోతి
అందరు పత్రికా విలేకరుల కు నమస్కారం షెడ్యూల్ కులాల ను ఆర్థికంగా బలపరుచుటకు గాను తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు online నందు ధరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులు తేది 11.05.2026 న ఉదయం 11.00 గంటల కు నారాయణ పేట మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించు లబ్ధిదారుల గుర్తింపు శిబిరం కి సంబంధిత ధరఖాస్తు దారులు హాజరు అగుటకు పత్రికా ముఖం గా తెలుప నైనది. అభ్యర్థులు ఆన్లైన్ పత్రాలు తీసుకొని నారాయణపేట ఎంపీడీవో కార్యాలయానికి రాగలరని తెలియజేశారు నారాయణపేట ఎంపీడీవో సుదర్శన్.

## డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం:మల్దకల్ పోలీసులు

మల్దకల్ 09(ప్రజా జ్యోతి):
మల్దకల్ ప్రాంతంలో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగాన్ని అనుమతించబోమని పోలీసులు స్పష్టం చేశారు.ప్రజల ప్రశాంతత,శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనుమతి లేకుండా డీజే సిస్టమ్‌లను వినియోగించినట్లయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు,డీజే పరికరాలు,వాహనాలను జప్తు చేస్తామని పేర్కొన్నారు.ప్రజలు పోలీసు శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించి,ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలని మల్దకల్ ఎస్సై కే.శ్రీహరి కోరారు.



## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి మే 9 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వశపాక మారయ్య కుమారని వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. అలాగే కొండూరు గ్రామంలోకి చెందిన పంతంగి రేవంత్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు వివాహం కృష్ణాపురం వి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించగా ఆ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వ ది కానుకలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కొండూరు తిరుమలయ్య పల్లి గ్రామాల కార్యకర్తలు బంధువులు మిత్రులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మే 9 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అయిన చిన్నపాక అనూష - మహేందర్ మరియు చేరిపల్లి నరేష్ - సంధ్య వివాహ వేడుకలలో శనివారం పాల్గొని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నూతన వధువరులను ఆశీర్వదించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వధూవరులకు నూతన వస్త్రాలను అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, స్థానిక సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు,ఉప సర్పంచ్ చీకటి కర్ణాకర్, పార్టీ ముఖ్య నాయకులు పోతుల కొమురుమాళ్ళు, పయ్యాల కొమురుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**మంగపేట మే 09 ప్రజాజ్యోతి :** స్నేహితుని కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. ములుగు జిల్లా మంగపేట మండలం పోదుమురు గ్రామానికి చెందిన బద్ది పాపారావు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో 2008 ఎస్ఎస్ సి కి బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులు వారి కుటుంబానికి మేమున్నామని భరోసాను ఇచ్చి, స్నేహితుని కూతురు పేరున రూ:41,500 /- లను పోస్టాఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టి బాండ్ ను అతని భార్య పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిని రాము, షేక్ అజ్మత్, కోడం నరేష్, నుతులకంటి నరేష్, సోడె భూపతి, అమరలింగం, ఈసంపెల్లి సురేందర్, కంకటి శరత్ కుమార్, చల్లా రాంకి, బొమ్మనబోయిన శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గుమ్మా మహేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవం



**మరిపెడ, మే 9 (ప్రజాజ్యోతి) :** మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ గుమ్మా మహేశ్వర స్వామి ధ్వజస్తంభ,గణపతి,పార్వతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి,నవగ్రహాలు, గ్రామదేవత నాభిశిల బొడ్రాయి భూలక్ష్మి శ్రీలక్ష్మీ సమేత ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మరిపెడ మండల మున్సిపాలిటీ చైర్మన్ పర్సన్ ప్రగతిశ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి గ్రామ ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఐక్యంగా ఇటువంటి ధార్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎల్లంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గండి వీరభద్రం, సీనియర్ నాయకులు కొండం దశరథ్, చెన్నూరి మహేష్, మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్,గందసిరి బిక్షపతి,మండల ఏవో వీరాసింగ్, యువజన నాయకులు వంశి,నవీన్, మనోజ్,వెంకట్ సాయి,ముస్తఫా, సందీప్‌తో పాటు గ్రామ నాయకులు, యువకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక హోమాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించగా,గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహణ



**పర్వతగిరి, మే 09 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పలు నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య, అత్యవ సర వైద్య ఖర్చులను దృష్టిలో పెట్టుకొని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయ మన్నారు. ఆపద సమయంలో సీఎం సహాయ నిధి ఎంతో మం దికి అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడం తమ బాధ్యత అని తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గౌడుగు రమేష్, మండల యూత్ అధ్యక్షులు గౌడుగు వినయ్, వార్డ్ సభ్యులు రాపోలు అనిత-రవీందర్, గాడిపెల్లి రాజబాబు, దొంత మాల పవన్ కళ్యాణ్, నాయకులు కుమార్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 35వ డివిజన్ శివనగర్‌లో డ్రైనేజీ పనుల దుస్థితి

**- నరక ప్రాయంగా మారిన పలు కాలనీలు - నాళాలలో పూడిక తీత పనులు ప్రారంభించాలి**
**- స్థానిక ఇండిపెండెంట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ క్యాండిడేట్ మేరుగు అశోక్**





**ఖిలా వరంగల్ మే 09 ప్రజాజ్యోతి :** వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 35వ డివిజన్ పరిధిలో డ్రైనేజీలు తీయక నాళాలలో పూడిక కూడడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానిక ఇండిపెండెంట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ క్యాండిడేట్ మేరుగు అశోక్ మాట్లాడుతూ నాలాల పరిస్థితి పూర్తిగా అధ్వన్నంగా వున్నదనీ గులాబీ పూలతో నిరసన వ్యక్తం చేశారు పది సంవత్సరాల అధికారంలో వున్న స్థానిక పాలకులకు ప్రజలు పలుమార్లు విన్నవించినా పట్టించుకొని పరిస్థితి వరంగల్ మహా నగరపాలక సంస్థ లో పదవి కాలం పూర్తి అవడంతో ప్రస్తుతం ఇంచార్జీ గా నగర పాలక సంస్థ కమిషనర్ కి బాధ్యతలు అప్పగించారు ఇప్పటికైనా రానున్న రోజుల్లో వర్ష కాలం వస్తుంది కాబట్టి 35 డివిజన్ లో పూర్తిగా ముంపుకు గురి అయ్యే అవకాశం ఉంది కాబట్టి వీలు అయినంత త్వరగా పూర్తిచేయాలనీ కోరుకుంటున్నాము గతంలో క్షేత్రస్థాయిలో పనులు మాత్రం అసంపూర్తిగామిగిలిపోయాయి. ప్రధానంగా నత్తనడకన పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా పూర్తికాకపోవడంతో రోడ్లన్నీ గందరగోళంగామారాయి.అస్తవ్యస్త తవ్వకాలు డ్రైనేజీ కోసం రోడ్లను తవ్వి వదిలేయడంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.నిలిచిన మురుగునీరు అసంపూర్తి పనుల వల్ల మురుగునీరు సాఫీగా వెళ్లక నిలిచిపోతోంది. దీనివల్ల తీవ్రమైన దుర్వాసన రావడంతో పాటు దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి.వర్షం వస్తే కొత్తగా కట్టిన డ్రైనేజీలు కూడా కుంగిపోతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలం రాకముందే ఈ గండం నుంచి మమ్మల్ని గట్టెక్కించాలి" అని శివనగర్ వాసులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మరియు మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని వారు కోరుతున్నారు.ఇట్టి కార్యక్రమం లో 35 డివిజన్ పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి, నాగుల బిక్షపతి, బజ్జూరీ అంజయ్య, వెంగల్దాస్ కృష్ణ, వుగ్గే రమేశ్, పాల సత్యం, కొత్తగట్టు శ్యామ్,జన్ను రాధ, చిదురాల సాయి, అంకతి అఖిల్, శ్రవణ్, సాయి విక్షిత్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలతో లబ్ధిదారుల ఆనందం





**పర్వతగిరి, మే 09 (ప్రజాజ్యోతి) :** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాగరాజు రిబ్బన్ కట్ చేసి నూతన గృహాలను ప్రారంభించారు. మండల కేంద్రానికి చెందిన పటేల్ ఎలేంద్ర నవీన్, బొట్ల మహేంద్ర కుమారస్వామి, కాసర్ల మంగమ్మ కీ.శే. కుమారస్వామి, చింతకుంట్ల స్వరూప బిక్షపతి కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో తమ సొంత ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని గృహప్రవేశం నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే లబ్ధిదారుల కుటుంబాలకు కొత్త బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సొంత గృహం కల్పించడం ప్రభుత్వ ముఖ్య సంకల్పమని పేర్కొన్నారు. గ్రామాల్లో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుపుకోవడం ఈ పథకం విజయానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు..!

**- ఎల్గూర్ రంగంపేట సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి**
**- ఎల్గూర్ రంగంపేట్‌లో రైతులకు చేరువగా కొనుగోలు కేంద్రం**
**- దళారుల బెడద లేదు..నేరుగా కేంద్రాల్లోనే విక్రయించండి**



**సంగెం, మే 09 (ప్రజాజ్యోతి) :** రైతులు తాము పండించిన పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఎల్గూర్ రంగంపేట్ సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి అన్నారు. శనివారం రోజున ఎల్గూర్ రంగంపేట్ గ్రామంలో సంగెం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సంగెం సొసైటీ ఛైర్మన్ కుమారస్వామీతో కలిసి సర్పంచ్ శేషాద్రి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి మాట్లాడుతూ.. గ్రామంలోని రైతులకు రవాణా భారంతో పాటు ఇతర ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే గ్రామంలోనే ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని,ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, దళారుల చేతిలో మోస పోకుండా పారదర్శకంగా ధాన్యం విక్రయించు కోవాలని రైతులకు సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరియు స్థానిక సంస్థలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.సర్పంచ్ చొరవతో గ్రామంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు కావడం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇండ్ల రవికుమార్,మాజీ అధ్యక్షుడు మాదవరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మాజీ ఎంపిటీసీ శ్రీనివాస్,తిమ్మాపురం సర్పంచ్ వేల్పుల రాజు యాదవ్, నాయ కులు రవి,బందేలా రమేష్ బాబు, సొసైటీ సభ్యులు, వార్డు సభ్యులు,రైతు బంధు సమితి ప్రతినిధులు,గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంచులెన్ని..సేకరణెంత..? వివరాలు వెల్లడించాలంటూ సంగెం రైతుల డిమాండ్..!

**- సంగెం (ప్యాక్స్) సొసైటీలో అస్పష్టత పై అన్నదాతల ఆగ్రహం..**
**- గన్ని సంచుల పంపిణీలో పారదర్శకత కరువు - అవకతవకలపై విచారణ జరపాలని వేడుకోలు..**





**సంగెం, మే 09 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(గూజా)లో ధాన్యం సేకరణ ప్రక్రియ గందరగోళంగా మారింది. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చి రోజులు గడుస్తున్నా,సేకరణలో పురోగతి లేకపోవడంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గన్ని సంచుల కేటాయింపు, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్ల వివరాల పై అధికారులు గోప్యత పాటిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

**లెక్కలు తేలాల్సిందే.. :** సొసైటీకి ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎన్ని గన్ని సంచులు వచ్చాయి..?వాటిని ఎవరికి కేటాయించారు..?ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం సేకరించాల్సి ఉంది..?అనే అంశాలపై స్పష్టమైన గణాంకా లను నోటీసు బోర్డు పై ఉంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.సమాచారం అడిగితే అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదని,కావాలనే వివరాలను దాచిపెడుతున్నారని మండల రైతాంగం ఆరోపిస్తోంది.

**అవకతవకల పర్వం.. :** సొసైటీలో గన్ని సంచుల పంపిణీ సక్రమంగా జరగడం లేదని,ప్రభావవంతమైన వ్యక్తులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ సామాన్య రైతును విస్మరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తరుగు పేరుతో అదనపు కిలోల కోత విధించడం,లారీల రాకలో జాప్యం వంటి కారణాలతో రైతులు రోజుల తరబడి కళ్ళాల్లోనే పడిగాపులు కాస్తున్నారు.అకాల వర్ష సూచనల నేపథ్యంలో,తమ పంట ఎక్కడ తడిసిపోతుందోనని అన్నదాతలు వణికిపోతున్నారు.

**అధికారులు స్పందించాలి.. :** సంగెం ప్యాక్స్ సొసైటీలో జరుగుతున్న ఈ అవకతవకలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరపాలని రైతులు కోరుతున్నారు.తక్షణమే గన్ని సంచుల నిల్వలు ధాన్యం సేకరణ వివరాలను బహిరంగపరచి,కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా వేగవంతం చేయాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## శాయంపేట సిఐగా సుధాకర్ రెడ్డి




**శాయంపేట మే 8 ప్రజాజ్యోతి :** ఇటీవల వరంగల్ కమిషనరేట్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్‌ల బదిలీలు జరిగాయి, అందులో భాగంగా శాయంపేట నూతన సిఐగా సుధాకర్ రెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన కాజీపేట సీఐగా విధులు నిర్వహించారు. శాయంపేటలో పనిచేసిన సిఐ రంజిత్ రావు పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ సిఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజి పడేది లేదని స్పష్టం చేశారు. చట్టానికి లోబడి అందరూ నడుచుకోవాలని అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ముందుంటామని పేర్కొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కుసుమ శరత్ బాబు



**శాయంపేట మే 8 ప్రజాజ్యోతి :** శాయంపేట మండల పిఏసియస్ కార్యాలయం లో నేడు చైర్మన్ గా కుసుమ శరత్ బాబు, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి,పాలకవర్గం సభ్యులు నేడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత ఏడాది డిసెంబర్‌లో ప్రభుత్వం 91 సంఘాల పాలక వర్గాలను రద్దుచేసి పర్సన్ ఇన్చార్జిలను నియమించారు. దీనిపై స్పందించిన హైకోర్టు ఆ రద్దును కొట్టివేస్తూ పాత పాలకవర్గాలనే కొనసాగించాలని తీర్పునివ్వడంతో కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ డిసిఓ లకు ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సంఘం సీఈఓ రాజమోహన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తిలో సమ్మర్ క్యాంపు నిర్వహణ




**హసన్ పర్తి,మే 9(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల కేంద్రంలోని పి ఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 11వ తేదీ నుండి 25 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయునీరాలు ఎ సుమాదేవి తెలిపారు. ఈ క్యాంప్ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు కొనసాగనుంది. ఈ సమ్మర్ క్యాంప్ లో ఆ పాఠశాలలో చదివే విద్యార్థులతో పాటు ధర్మసాగర్ ప్రాంతంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు హాజరుకావచ్చని పేర్కొన్నారు.క్యాంప్ లో పాల్గొనే విద్యార్థులకు స్నాక్స్ అందించబడతాయని అన్నారు. క్యాంప్ లో సంగీతం, యోగా, పెయింటింగ్, డ్రాయింగ్, కుట్టు పని వంటి శిక్షణలతో పాటు వివిధ ఆటలు నిర్వహిస్తారని, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉపాధ్యాయ బృందం చేపట్టుతారని వివరించారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.

## పాము కాటుకు గురైన యువతికి పీహెచ్సీలో సకాలంలో చికిత్స



**మరిపెడ, మే 9 (ప్రజాజ్యోతి) :** మరిపెడ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన చిర్ర రచన(24)అనే యువతి శనివారం పాము కాటుకు గురైంది.ఇంటి పరిసరాల్లో పనులు చేస్తుండగా విషసర్పం కాటేయడంతో కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై ఆమెను మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తరలించారు.

స్థానిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి బాధితురాలిని తక్షణమే పరీక్షించి,అత్యవసర చికిత్సలో భాగంగా యాంటీ స్నేక్ వీనమ్ ఇంజెక్షన్ అందించి ప్రాథమిక వైద్యం చేశారు. అనంతరం మెరుగైన వైద్యం, ప్రత్యేక వైద్య పర్యవేక్షణ కోసం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం యువతి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ..అకాల వర్షాల నేపథ్యంలో విషసర్పాలు బయటకు వచ్చే అవకాశాలు పెరిగే కారణంగా గ్రామీణ ప్రజలు,ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాము కాటుకు గురైన వెంటనే భయాందోళనలకు లోనుకాకుండా,నాటు వైద్యం ఆశ్రయించకుండా నేరుగా సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలనిసూచించారు. సకాలంలో స్పందించిన కుటుంబ సభ్యులు, వెంటనే చికిత్స అందించిన వైద్య సిబ్బంది చర్యలతో ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు

## టి యు డబ్ల్యూ జే ఐ జి యు సభ్యత్వ నమోదు ప్రారంభం

తుంగతుర్తి, మే 9,(ప్రజా జ్యోతి): అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందుతుందని రిపోర్టర్ ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీయూడబ్ల్యూజే ఐజేయు యూనియన్ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు శంకరమంచి రవీందర్ శర్మ అన్నారు. శనివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో యూనియన్ సభ్యత్వాల నమోదు



కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చలసాని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యుజే అనేక ఉద్యమాలు చేసిందని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి యూనియన్ ఎంతో కృషి చేసిందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులను అందజేయడానికి యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. రానున్న కాలంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఇంకా కృషి చేస్తుందని అన్నారు. అనంతరం మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన రవీందర్ శర్మను జర్నలిస్టులు సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాత్రికేయులు పూసపెల్లి యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, తాళ్లపల్లి సోమన్న, కొండగడుపుల ఎల్లయ్య, కోదాటి విక్రం రావు, ఓరుగంటి శ్రీనివాస్, ఎండి మజీద్, అండెం సైదులు లు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్ కార్మికులకు నగదు బహుకరణ

నార్కట్ పల్లి, మే 9 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన దొంగల గట్టు యాదవ్ కుమారుడు శ్రీకాంత్




వివాహం ఎస్ ఎల్ ఆర్ గార్డెన్ జరుగగా పెళ్లి కుమారుని మూడు తులాల గోల్డ్ బ్రాస్లెట్ వివాహ బిజీలో తప్పిపోవడం జరిగినది. ఫంక్షన్ హాల్ కార్మికులు శుభ్రం చేస్తుండగా వాళ్లు గోల్డ్ బ్రాస్లెట్ ను ఎస్ ఎల్ ఆర్ గార్డెన్ యజమాని సామలింగారెడ్డికి అందజేశారు. ఫంక్షన్ హాల్ యాజమాన్యం దొంగల గట్టుకు తెలుపగా శాలువాలతో సన్మానించి, నగదు పదివేల రూపాయలు అందజేశారు.

# వర్షపు నీరు నిల్వకుండా తగు చర్యలు

## మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్


ఆలేరు మే 9 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఒకటో వార్డు 11వ వార్డు మరియు 12వ వార్డులోని రంగనాయక వీధి కుమ్మరివాడ,



పెద్దమ్మ వాడలు మరియు కొలనుపాక రోడ్డు వర్షాకాలం వచ్చిందంటే నీరు నిలిచి ప్రజలను ఇబ్బంది పెడుతుంది అన్న దృష్టి ఉంచుకొని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ వర్షపు నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు శనివారం తీసుకున్నారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో ముంపుకు గురై జలమయమైనందున తిరిగి అటువంటి పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు భాగంగా జెసిబి తో నాలాలో తట్టుకున్న కంపచెట్లను తుంగ చెత్త ఇతర వ్యర్థాలను తొలగించడం తద్వారా వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆంజనేయులు కౌన్సిలర్ సరిత, మరియమ్మ, నీరజ ,ఆంజనేయులు, కో ఆప్షన్ సభ్యులు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగపరుచుకోవాలి

ఆలేరు, మే 9(ప్రజాజ్యోతి): చిన్న పిల్లలకు ఇచ్చే రోగ నిరోధక టీకాలుప్రజలుసద్వినియోగపరచుకోవాలని ఏ ఎన్ ఎం దనమ్మ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని సికిందర్ నగర్ లో వ్యాధి నిరోధక టీకాలు మొత్తం 5 మందికి ఇచ్చారు. ఈ సందర్భంగా దనమ్మ మాట్లాడుతూ నవజాత శిశువు రోగాల భారిన పడకుండా ఉండాలంటే తప్పకుండా టీకాలు వేయించుకోవాలని 16 ఏళ్ల వయస్సు వచ్చే వరకు పలు రకాల టీకాలు ప్రభుత్వం ఉచితంగానే పంపిణీ చేస్తుందని అన్ని రకాల టీకాలు అందుబాటులోఉన్నాయని తల్లితండ్రులు తమ బిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ టీకాలు వేయించాలని ప్రభుత్వ సేవలను సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ జ్యోతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వైన్సుల చుట్టూ తిరుగుతాడు...వడ్లను పట్టించుకోడు..!

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీరు పై రైతుల ఆవేదన**

**రాజగోపాల్ రెడ్డి రైతు పక్షమా, అధికార పక్షమా తేల్చుకోవాలి**

**రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిపైనే ధ్యాస ధాన్యం కొనుగోలును పట్టించుకోడు**

**మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాకు 5 కేజీలు అదనపు తూకం వేస్తున్నారు**

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం**

సంస్థాన్ నారాయణపురం, మే 09(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైన్ షాపుల చుట్టూ తిరుగుతాడే తప్ప వడ్ల కొనుగోలు కేంద్రాలకు రాడని పలువురు రైతులు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంతో పాటు, సర్వేల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ధాన్యం అమ్మడానికి కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న ఇబ్బందులను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో ఒక రైతు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వైన్ షాపుల చుట్టూ తిరగడానికి సమయం దొరుకుతుంది కానీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి రైతులు పడుతున్న బాధలను తెలుసుకునే తీరిక లేదని ఎద్దేవా చేశారు. రైతు చేసిన ఈ వ్యాఖ్యలతో అక్కడున్న మరికొంతమంది రైతులు అవును ఆయనకు రైతులను పట్టించుకునే తీరిక లేదని, ఇక్కడ కాంగ్రెస్ నాయకులకు ఆదాయం రాదు కదా అంటూ మరో మారు ఎద్దేవా చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి ఏ రోజు కూడా రైతుల గోడును పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో పడుతున్న బాధలను చూస్తే ఆవేదన కలుగుతుంది అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం ఢిల్లీ చుట్టూ తిరగడానికి సమయం దొరుకుతుంది కానీ రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించడానికి సమయం లేదా అని విమర్శించారు. రాజగోపాల్ రెడ్డి ఏసీ గదులను వదిలి కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రజల పక్షమే ఉన్నానంటూ అధికారపక్షంతో గొడవ చేస్తున్నానని చెప్పే రాజగోపాల్ రెడ్డి ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేటట్టు చూడకపోతే అటు ఇటు కాకుండా పోతాడని ధ్వజమెత్తారు. ప్రతి కళ్ళల్లో వందలాది మంది రైతులు తమ ధాన్యాన్ని కుప్పలుగా పోసుకొని కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాలు తరుగు పేరుతో క్వింటాల్కు 5 కేజీలు అదనపు తూకం వేస్తున్నారని, మిల్లర్లు లారీకి 10 క్వింటాళ్ల తరుగును కోత వేస్తున్నారని దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ధ్వజమెత్తారు. రైతుల బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి త్వరలో 5000 మంది రైతులతో మహాధర్నాను





బిఆర్ఎస్ చేపట్టబోతున్నదని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వంతో కొట్లాడటం నిజమే అయితే తక్షణం రైతు ధర్నాలో కూర్చుని మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎటు కాకుండా మిగిలిపోతాడని రాజగోపాల్ రెడ్డిని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, రైతు సంఘం అధ్యక్షుడు జెక్కిడి యాదిరెడ్డి, సర్పంచులు చెరుకుపల్లి బీరయ్య, పాలెం వీరేశ్ గౌడ్, నాయకులు బెల్లంకొండ నరసింహ, నలపరాజు స్వామి, వడ్డేపల్లి రాములు సాగర్, చిలువేరు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం, దోనూరు శేఖర్ రెడ్డి, బోడ పట్ల భాస్కర్ రెడ్డి, ఈసం యాదయ్య, మైలా యాదవ రెడ్డి, దోటి జంగయ్య, పెంటయ్య, తిరుమలేష్, తరుణ్ నాయక్, ఉప్పల ఆంజనేయులు, చిలువేరు ముత్యాలు, బీరప్ప, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లలు గ్రంథాలయంలో గడిపేలా తల్లిదండ్రులు చొరవ చూపాలి !

## ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి

మోత్కూరు, మే 9 (ప్రజా జ్యోతి): ప్రస్తుత వేసవి సెలవులలో పిల్లలు గ్రంథాలయంలో గడిపేలా



తల్లిదండ్రులు చొరవ చూపాలని ఇండియన్ రెడ్ క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు.
శనివారం మోత్కూరు శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన పాలక వర్గం సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని చిన్నారులకు వివరించి వారు ప్రతి రోజు గ్రంథాలయానికి వచ్చేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని కోరారు. తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ సహాకారం తో మోత్కూర్ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పాఠకుల సంఖ్య ను నూతన సభ్యత్వాల నమోదు ద్వారా పెంచాలన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం.డి అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ తోడ్పాటు తో పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ అందుబాటులోకి తెస్తామన్నారు. త్వరలో పాఠశాల విద్యార్థుల కోసం ప్రారంభం కానున్న గ్రంథాలయంలో ఒక రోజు కార్యక్రమం లో విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొని విజేతలు గా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రంథాలయ పాలక వర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. చైర్మన్ కోమటి మత్స్య గిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ పోచం బిక్షపతి, కార్యదర్శి జంగా నాగయ్య, కోశాది కారి కప్పే యాకేష్, సహాయ కార్యదర్శి సాదుల యాదగిరి స్వామి, ప్రచార కార్యదర్శి పోలోజు శేఖరాచారి, డైరెక్టర్లు ప్రశాంత్ రెడ్డి, ఎం. డి రఫీ, రేణుకుంట్ల ప్రణతి, చేపూరి బిక్షపతి, గుగ్గిళ్ల రాజులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లె పల్లి వెంకటయ్య, సీనియర్ జర్నలిస్ట్ ఎస్. ఎన్ చారి, కాగితాల నర్సిరెడ్డి, జి. ప. ఉ. ప ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు, బయ్యని రాజు, మోత్కూరి బ్రహ్మ చారి, కారుపోతుల శ్రీనివాస్, లెంకల వేణు, లైబ్రరీ ఇంచార్జి చిలక మర్రి బాబు చారి తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల తర్వాత ఒకేచోట కలసిన పూర్వ విద్యార్థులు

హాలియా, మే9(ప్రజా జ్యోతి): నిర్మల ఉన్నత పాఠశాల వేదికగా ఆ పాత జ్ఞాపకాలు గుర్తు చేస్తూ 1996 - 1997 నిర్మల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేడుక శనివారం నల్లగొండ ఆంజనేయులు



అధ్యక్షతన సందడిగా సాగింది.హాలియా పట్టణం లోని నిర్మలా ఉన్నత పాఠశాల వేదికగా ఆ పాత జ్ఞాపకాలు గుర్తు చేస్తూ పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా వారందరూ రెండు దశాబ్దాల తర్వాత తాము చదివిన పాఠశాలలో స్టూడెంట్స్ గా చేసిన చిలిపి,అల్లరి పనులు గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా శాలువాలతో సన్మానించి మెమొంటో లు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లింగారెడ్డి అరవింద్,వడ్డే సతీష్ రెడ్డి,నాగరాజు,గోవిందరెడ్డి,రాజేష్,సులేమాన్ ఖాన్,ప్రభాకర్,శైలజ, నాగజ్యోతి,కవిత,శ్రీదేవి,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామెల్ -యాదమ్మలకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మోత్కూరు, మే 9 (ప్రజా జ్యోతి): తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ యాదమ్మ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య శనివారం హైదరాబాదులోని వారి నివాసంలో కలుసుకొని పూల మాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి



శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బద్దం నాగార్జున్ రెడ్డి, ఎడ్ల శీను, నరేష్ నాగుల, ఆరో వార్డుకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం లక్ష్మయ్య, జిట్టా రాములు, కందుకూరి మురళి, గడ్డం రమేష్, కందుకూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి కలెక్టర్**

**ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**రెండు వారాల్లో కొనుగోలు పూర్తి చేయాలి**

దేవరకొండ, మే 09 (ప్రజాజ్యోతి): యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను ఆదేశించారు.
దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ రమణారెడ్డి, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులు, తహసీల్దార్లతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, అకాల వర్షాల నేపథ్యంలో రైతుల ధాన్యానికి ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 70 లారీలతో పాటు మరో 30 లారీలు అదనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రైతుల వద్ద అధిక తూకాలు వేయకుండా వెంటనే ధాన్యాన్ని తరలించి కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగించాలని సూచించారు. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, చిట్టచివరి రైతు వరకూ న్యాయం జరిగేలా



అధికారులు పని చేయాలని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను ఆందోళనకు గురిచేస్తోందని ఎమ్మెల్యే బాలు నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తూ, సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ అందిస్తూ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ రమణారెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎం సివిల్ సప్లయ్స్, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, యువ నాయకులు శ్రీకాంత్ యాదవ్, సర్పంచ్ బాబురామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల నాయకులు

నాగారం మే 09 ప్రజా జ్యోతి: తుంగతుర్తి నియోజకవర్గ స్థానిక శాసన సభ్యులు మందుల



సామెల్ యాదమ్మ దంపతులకు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా నాగారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బయ్యం వెంకన్న శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం బయ్యం వెంకన్న మాట్లాడుతూ ప్రజాసేవలో ముందుండే ఎమ్మెల్యే మందుల సామెల్ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో వారు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. దంపతుల అన్యోన్యత యువతకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

నాగారం మే 9 ప్రజా జ్యోతి: నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ ల కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆద్వర్యం లో అంగరంగా వైభవంగ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ ల విగ్రహాలను పట్టు వస్త్రాలతో నగలతో అలంకరించి మేళతాళాల మధ్య ఘనంగా వివాహం జరిపించారు.కమిటీ చైర్మన్ సభ్యులు అందరు ప్రత్యేక హోమం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దాదాపు 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపకులు మేడోజు ముత్తాచారి కార్యదర్శి విష్ణుమూర్తి ఆలయ కమిటీ చైర్మన్ పోతులూరా చారి ఉపాధ్యక్షులు బొల్లు వీరయ్య ఆకుల వెంకటయ్య కోశాధికారి ఆకుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మేడోజు రామ బ్రహ్మాచారి సహాయ కార్యదర్శి మేడోజు ఆంజనేయులు బానోజు పోతులూర చారి మామిడి సత్యనారాయణ బాణాల నారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.



### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
# బహిరంగ సభను విజయవంతం చేయాలి
**– బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి**



**రుద్రూర్, మే 9 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో ఆదివారం నిర్వహించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పిలుపునిచ్చారు. శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో రుద్రూర్, పొతంగల్, వర్ని, కోటగిరి, మోస్రా, చింతకుంట మండల నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దినేష్ కులచారి మాట్లాడుతూ.. 25 సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రి గా ఉంటూ భారతదేశంలో అందరూ తన కుటుంబంలాగా, పిల్లలుగా భావిస్తూ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. బిజెపి తదుపరి లక్ష్యం తెలంగాణేనని వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా అధికారంలోకి వస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, బాన్సువాడ నియోజక వర్గం నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, ప్రశాంత్ గౌడ్, ఎల్తామ్ శంకర్, మండల అధ్యక్షులు, (బజరంగ్) హనుమాన్లు, ఏమూల నవీన్, పార్టీ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, ఆవుల రమేష్, మోస్రా సర్పంచ్ భూపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బీవీ గుప్తా, చిదురా మహిపాల్, కటిక రామరాజు, ఏముల గజేందర్, బోజిగొండ అనిల్, వడ్ల సాయినాథ్, కుమ్మరి గణేష్, శ్రీనివాస్, తోట శంకర్, పార్వతి మురళి, శివప్రసాద్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ
# భాగ్యనగర్ పర్యటను విజయవంతం చేయండి



**కోటగిరి, మే 9, ప్రజా జ్యోతి.** భారత ప్రధాని శ్రీ సాయంత్రం మోడీ భాగ్య నగరాన్ని పర్యటనను కార్యకర్తలు అందరూ కలిసి విజయవంతం చేయాలని విలేకరుల సమావేశంలో నేపథ్యంలో శనివారం రుద్రూర్,పొతంగల్, వర్ని, కోటగిరి, మోస్రా, చింతకుంట మండల నాయకులతో సన్నాహక సమావేశం మరియు పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో భారత ప్రధాని నరేంద్ర మోడీ భాగ్యనగరానికి విచ్చేస్తున్నగౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి భాగ్యనగర్ పర్యటన నేపథ్యంలో ఈ రోజు రుద్రూర్,పొతంగల్, వర్ని, కోటగిరి, మోస్రా, చింతకుంట మండల నాయకులతో సన్నాహక సమావేశం మరియు పత్రికా విలేకరుల సమావేశం జరిగింది ఈ కార్యక్రమం లో ఇందూరు జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, మరియు బాన్సువాడ నియోజక వర్గం నాయకులు శ్రీ శశాంక్ కోనేరు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, ప్రశాంత్ గౌడ్, ఎల్తామ్ శంకర్, మండల అధ్యక్షులు, (బజరంగ్) హనుమాన్లు, ఏమూల నవీన్, ఆలపాటి హరికృష్ణ , ఆవుల రమేష్, మోస్రా సర్పంచ్ భూపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బీవీ గుప్తా, చిదురా మహిపాల్, కటిక రామరాజు,ఏముల గజేందర్, బోజిగొండ అనిల్, వడ్ల సాయినాథ్,కుమ్మరి గణేష్, శ్రీనివాస్, తోట శంకర్, పార్వతి మురళి, శివప్రసాద్, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి కార్యక్రమాన్ని ఇందూరు జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్, విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, మరియు బాన్సువాడ నియోజక వర్గం నాయకులు శ్రీ శశాంక్ కోనేరు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, ప్రశాంత్ గౌడ్, ఎల్తామ్ శంకర్, మండల అధ్యక్షులు, (బజరంగ్) హనుమాన్లు, ఏమూల నవీన్, ఆలపాటి హరికృష్ణ , ఆవుల రమేష్, మోస్రా సర్పంచ్ భూపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బీవీ గుప్తా, చిదురా మహిపాల్, కటిక రామరాజు,ఏముల గజేందర్, బోజిగొండ అనిల్, వడ్ల సాయినాథ్,కుమ్మరి గణేష్, శ్రీనివాస్, తోట శంకర్, పార్వతి మురళి, శివప్రసాద్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### రైతు గోస పట్టదా? అధికారుల తీరుపై
# నిప్పులు చెరిగిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

> "మిల్లర్లు చెప్పిందే ప్రభుత్వ పాలసీనా?" -- అధికారులపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే వేముల
> రైస్ మిల్లర్ల దందా ఆపండి.. అదనపు తరుగు పేరిట రైతులను నిలువు దోపిడీ చేస్తే ఊరుకోం
> అధిక తరుగు తీస్తున్న ముకుంద రైస్ మిల్లును తక్షణమే సీజ్ చేయాలి
> రేపటి వరకు సమస్య పరిష్కారం కాకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తాం '
> మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరిక.





**బాల్కొండ : మే 9 (ప్రజా జ్యోతి) :** బాల్కొండ నియోజకవర్గంలోని కిసాన్ నగర్ మార్కెట్ యార్డ్ వద్ద ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, రైస్ మిల్లర్ల దోపిడీపై మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన మార్కెట్ యార్డ్‌ను సందర్శించి, క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచే జిల్లా అడిషనల్ కలెక్టర్, సివిల్ సప్లైస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి, రైతుల పక్షాన నిలదీశారు. "ఒక ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో ఉండి అరగంట నుంచి ఫోన్ చేస్తుంటే కలెక్టర్ అందుబాటులోకి రాకపోవడం ఏంటి?" అని అధికారులను ప్రశ్నించారు. రైతులు ఇక్కడ ఎండలో కష్టపడుతుంటే అధికారుల నిర్లక్ష్యం తగదని మండిపడ్డారు. కిసాన్ నగర్ మార్కెట్ యార్డ్ నుండి వెళ్తున్న ధాన్యానికి ముకుంద రైస్ మిల్లు యాజమాన్యం అడ్డగోలు నిబంధనలు పెడుతోందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. 41.5 కిలోలకు బదులు 44.5 కిలోలు (దాదాపు క్వింటాలుకు 10 కిలోల అదనపు తరుగు) ఇస్తేనే దించుకుంటామని లారీలను లేకుంటే దింపమని రైస్ మిల్లర్లు అనడం ఏంటి అని అధికారులను నిలదీశారు. "నిబంధనలు పాటించని ఒక్క రైస్ మిల్లును సీజ్ చేయండి.. అప్పుడు అందరూ లైన్లోకి వస్తారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు రెండు మిల్లులను సీజ్ చేసి దారికి తెచ్చాను" అని అధికారులకు సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చినా, అదనపు తరుగు అడగడం మిల్లర్ల అహంకారానికి నిదర్శనమని అన్నారు.

**ప్రభుత్వానిదా? మిల్లర్లదా? రాజ్యాంగం:**
"పాలసీ ప్రభుత్వం తయారు చేస్తుందా? లేక రైస్ మిల్లర్లు తయారు చేస్తారా? ప్రభుత్వ యంత్రాంగం ఇంత చేతగానిదిగా ఎందుకు తయారైంది?" అని ఘాటుగా ప్రశ్నించారు. తహసీల్దార్లు, ఇన్-ఛార్జ్ అధికారులు మిల్లర్లకు, రైతులకు మధ్య నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రికార్డింగ్ సాక్ష్యం: ముకుంద రైస్ మిల్లర్ 44.5 కిలోలు అడుగుతున్న మాట వాస్తవమేనని, తన దగ్గర వీడియో రికార్డింగ్ సాక్ష్యం కూడా ఉందని అధికారులకు స్పష్టం చేశారు. తరుగు లేకుండా ధాన్యంతో అన్-లోడింగ్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, లారీల సంఖ్యను పెంచి రవాణాను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. బోధన్, బాన్సువాడ ప్రాంతాల నుండి ట్రాన్స్పోర్ట్ వెహికిల్ డైవర్ట్ చేయాలన్నారు.
ఈ రోజు సాయంత్రం లోపు సమస్య పరిష్కారం కాకపోతే, నేనే స్వయంగా ఆందోళన నిర్వహిస్తాను. రైతుల కోసం రోడ్డు మీదకు వస్తాను" అని అధికారులకు అల్టిమేటం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

### సర్దార్ పాపన్న గౌడ్
# విగ్రహ ప్రతిష్టాపన పనులకు శ్రీకారం



**(ప్రజాజ్యోతి, నందిపేట్)** డొంకేశ్వర్ మండల కేంద్రంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం ముగ్గు పోసి పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గౌడ, బీసీ హక్కుల సాధన కోసం పోరాడిన సర్దార్ పాపన్న గౌడ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ అభ్యున్నతి కోసం పాపన్న గౌడ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘ గౌరవ అధ్యక్షుడు దశగౌడ్, మండల అధ్యక్షుడు నారా గౌడ్, మాజీ ఎంపీపీ టీసీ భూనా గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాయగౌడ్, నాయకులు నగేష్ గౌడ్, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం
# అందజేసిన కొత్తపల్లి రవికిరణ్



**రుద్రూర్, మే 9 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ అహ్మద్ కుమార్తె షేక్ తస్లీమ్ వివాహానికి శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తపల్లి రవి కిరణ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిరిగారి శేఖర్, శానం పోశెట్టి, షేక్ ఖదీర్, ల్యాబ్ శేఖర్, సాయిరాం, వెంకటేశం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో 11.12.13.న జరిగే ఏఐయుకెఎస్
**– జాతీయ మహాసభలను జయప్రదం చేయండి**
**– ఏఐయుకెఎస్ – మాస్ లైన్ నేతల పిలుపు**



**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 9** అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకెఎస్) జాతీయ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ పిలుపును ఇచ్చారు. సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామంలో శనివారం నాడు ఏఐయుకెఎస్ జాతీయ మహాసభల పోస్టర్స్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ మాట్లాడుతు: ఈనాడు దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక సామ్రాజ్యంవాద. కర్పోరేట్ అనుకూల విధానాల వల్ల వ్యవసాయం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. రైతులకు లాభం మాట ఏమోగానీ సాగు అంటేనే విరక్తి కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. పంటలు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగాయి. గిట్టుబాటు ధరలు లభించడం లేదు శ్రమకు తగ్గిట్టుగా ఆదాయం రావటం లేదు. అప్పులు తీరే దారి లేక సాగును విడవటమో. ఆత్మహత్యలకు పాల్పడటమో జరుగుతున్నది ఈ బాదకరమైన విషయం. గ్రామాలు వెలవెలబోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం ఇతర పేదలను కలుపుకొని సమైక్యంగా ఉద్యమించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి పోరాటాలతోనే పాలకుల రైతు వ్యతిరేక విధానాలను కార్పొరేట్ దోపిడీని తిప్పి కొట్టగలం అందుకే ఇలాంటి పరిస్థితుల్లో అఖిలభారత మహా రైతు ప్రదర్శన మహాసభలకు దేశంలోని అనేక రాష్ట్రాల రైతు నాయకులు పాల్గొంటున్నారు మనం కూడా చైతన్యంతో పాల్గొని సంఘటిత శక్తిని చాటుకుందాం రైతులు ఇతర పేదలు అభిమానులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకెఎస్) జిల్లా ప్రధానకార్యదర్శి బి బాబన్న, జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, జిల్లా కోశాధికారి ఎం లింబాద్రి, జిల్లా నాయకులు ఎం నరాగగౌడ్, బి సర్పంచ్ సాయిలు, వెల్డింగ్ రాజు, ఇస్త్రీ గంగారాం, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు బి కిశోర్, ఎం సాయిరెడ్డి, ఎస్ కిశోర్, కె ఆశిస్ తదితరులు పాల్గొన్నారు.

### బొల్లారం పాఠశాలలో
# ప్రభుత్వ విద్యార్థులకు సమ్మర్ క్యాంప్
**– మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి**



**నాగిరెడ్డిపేట్, మే9 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం గ్రామంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సృజనాత్మకత,నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ నెల 11 తేదీ నుంచి 25 తేదీవరకు పాఠశాలలోని కంప్యూటర్ బేసిక్స్,ఇండోర్ గేమ్స్, మ్యాథమెటిక్ ట్రిక్స్, టైలరింగ్ తదితర అంశాలపై పాఠశాలలో ఉదయం 8.00 నుండి 12.00 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున మండలంలోని ఆయా గ్రామాల విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల విద్యార్థులు బొల్లారం ప్రభుత్వ పాఠశాలతో పాటు 9440945927, 9848583624 ఫోన్ నెంబర్ లకు సంప్రదించాలని సూచించారు.

### పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టల అందజేత
**– టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**



**కామారెడ్డి ప్రతినిధి మే 09. (ప్రజాజ్యోతి)** శనివారం కామారెడ్డి పట్టణ వడ్లూరు గ్రామానికి చెందిన గోనుగొప్పుల సావిత్రి- లింగం కూతురు సాక్షి ( హేమలత) పెళ్లికూతురి తల్లి మరియు,కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు స్వయంగా పెళ్లి కార్యక్రమంలో వచ్చి పుస్తె మట్టలు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో, ప్రధాన కార్యదర్శి,జూలూరి సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు, సలీం, రంగ రమేష్ గౌడ్, బండారి శ్రీకాంత్, సునీల్ గౌడ్, ఆబిద్, అరుణ్, శశి, ఉన్నారు.

### జిల్లాలో లక్షా 95వేల 411
# మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసాం
**– జిల్లా సహకార అధికారి రామ్మోహన్ రావు**



**నాగిరెడ్డిపేట్, మే9 (ప్రజాజ్యోతి):** జిల్లాలో లక్షా 95వేల 411 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ రావు అన్నారు. శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్,గోపాల్ పెట్ లో సొసైటీల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. రైతులు,కేంద్రం నిర్వాహకులు, కూలీలు,హమాలీలతో ధాన్యం సేకరణకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యం తీసుకొచ్చిన రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు పడేలా చూడాలన్నారు. ధాన్యం కొనొగోళ్లలో జాప్యం చేయవద్దని, లారీల కొరత లేకుండా ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని లారీల కొరత లేకుండా చూస్తామని రైతులకు సూచించారు. జిల్లాలో శుక్రవారం నాటికీ 233 సొసైటీ కేంద్రాల ద్వారా ఒక లక్షా 38వేల 657 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని,184 ఐకేపీ కేంద్రాల ద్వారా 56 వేల 755 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని ఆయన తెలిపారు. మొత్తం జిల్లాలో నేటివరకు 18 వేల 490 రైతులకు గాను 1లక్షా 95వేల 411 మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 303కోట్ల 62 లక్షల రూపాయలు జమ చేశామని ఆయన సూచించారు. ఆయన వెంట సొసైటీ మానిటరింగ్ అధికారి రాధికా,సొసైటీ సిఈవోలు మురళి, సందీప్ లు, రైతులు ఉన్నారు.



# మద్యం మత్తులో డ్రైవింగ్‌కు చెక్
**– ఈ సంవత్సరం కామారెడ్డి జిల్లాలో 3,510 కేసుల్లో 42.01 లక్షల జరిమానా – 508 మందికి జైలు శిక్షలు**
**– జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర**






**కామారెడ్డి ప్రతినిధి మే 09. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ ఏడాది జనవరి 1 నుండి మే 8 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 3,510 మందికి కోర్టులు శిక్షలు విధించాయి. వీరిపై మొత్తం 42,01,000 భారీ జరిమానా విధించగా, సమాజ భద్రతను దృష్టిలో ఉంచుకుని 508 మందికి జైలు శిక్షలు ఖరారయ్యాయి. ఈ చర్యలు మద్యం సేవించి వాహనం నడపడం పట్ల పోలీసులు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. శిక్షల తీవ్రతను పరిశీలిస్తే, 499 మందికి ఒక రోజు నుండి ఐదు రోజుల వరకు జైలు శిక్షలు పడగా, నేర తీవ్రత ఎక్కువగా ఉన్న తొమ్మిది మందికి వారం నుండి 15 రోజుల వరకు జైలు శిక్ష విధించారు. అదేవిధంగా ఇద్దరు నిందితులకు ఏకంగా 31 రోజుల పాటు జైలు శిక్ష ఖరారైంది. ఈ గణాంకాలే సాక్ష్యంగా, మద్యం తాగి రోడ్డు మీదకు వస్తే కేవలం జరిమానాతో తప్పించుకోవడం సాధ్యం కాదని, అవసరమైతే జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనం నడపడం అనేది కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదని, అది ప్రాణాలతో చెలగాటమాడటంతో సమానమని హెచ్చరించారు. "మద్యం మత్తులో వాహనం నడుపుతున్నప్పుడు స్టీరింగ్‌పై ఉన్నది మీ చేయి కాదు... అది యమపాశం" అని పేర్కొంటూ, కేవలం జరిమానా కట్టి తప్పించుకోవచ్చనే భావన పూర్తిగా తప్పని స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన వారిపై చట్టప్రకారం ఒక రోజు నుంచి నెల రోజుల వరకు జైలు శిక్షతో పాటు జరిమానాలు పడే విధంగా చర్యలు తెసుకుంటున్నాం అని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పి అన్నారు.

### ప్యాడి సెంటర్లలో
# కనీస సౌకర్యాలు ఉంచాలి

**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి ) మే. 9** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో బాలయ్య తనిఖీ చేసిన పాడి సెంటర్లలో కనీస సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు వెంటనే సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో బాలయ్య అధికారులను ఆదేశించారు. వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు పంపించే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మార్వో బాలయ్య అన్నారు. ట్రాన్స్పోర్ట్ కు ఇబ్బంది కలగకుండా రైస్ మిల్ యజమాలతో మాట్లాడాలని ఎమ్మార్వో బాలయ్య అన్నారు ఆయన ఈరోజు స్టేషన్ తండ జికె తండా దొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని పాడి సెంటర్లను సందర్శించారు ఎక్కడైనా సౌకర్యాలు అందని యెడల మాకు చెప్తే మేము దాన్ని వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మార్వో బాలయ్య అన్నారు



# వెల్దుర్తి పీఎం శ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ సందడీ

– విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక వేసవి శిబిరం
– మే 11 నుంచి 25 వరకు 15 రోజుల పాటు సమ్మర్ క్యాంప్
– విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ప్రత్యేక శిక్షణ – ప్రధానోపాధ్యాయులు సాంబయ్య






**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 09 :** విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11 మే నుండి 25 మే వరకు ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ మరియు సృజనాత్మకతను పెంపొందించే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో యోగా, ధ్యానం, సంగీత శిక్షణ, డాన్స్ కార్యక్రమాలు, క్రీడా శిక్షణతో పాటు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు నిపుణుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని చెప్పారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ ఈ శిబిరంలో పాల్గొనవచ్చని, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. విద్యార్థులకు స్నాక్స్ కూడా అందజేయనున్నట్లు తెలిపారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ఈ సమ్మర్ క్యాంప్‌కు పంపించాలని పాఠశాల యాజమాన్యం కోరింది.

# చలో హైదరాబాద్..నేడే మోడీ మహాసభకు కదిలిరండి!

– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్ పిలుపు



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 09:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వర్గంటి రామ్మోహన్ గౌడ్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు. మే 10న నిర్వహించనున్న ఈ భారీ బహిరంగ సభకు తెలంగాణ నలుమూలల నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, జాతీయ భద్రత, యువత ఉపాధి, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రధాని మోడీ సభలో కీలక సందేశం ఇవ్వనున్నారని తెలిపారు. తెలంగాణలో బీజేపీ రోజురోజుకు బలపడుతోందని, ప్రజల్లో పార్టీపై విశ్వాసం పెరుగుతోందని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయి నుంచి ప్రజలను సమీకరించి సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని సూచించారు. యువత, మహిళలు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాని మోడీకి సంఘీభావం తెలపాలని కోరారు. ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కొత్త దిశను చూపుతుందని రామ్మోహన్ గౌడ్ అభిప్రాయపడ్డారు. సభ విజయవంతం కోసం ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రతి బీజేపీ కార్యకర్త బాధ్యతగా తీసుకుని పనిచేయాలని కోరారు.

### అన్నదాతా పంట మార్చు

# ఆయిల్ పామ్‌తో లాభాలు ఆర్జించు!

– మండల వ్యవసాయ అధికారిని దీపిక, రంగనాయక్





**నర్సాపూర్ మే 09 (ప్రజాజ్యోతి)** రైతులు సంప్రదాయ పంటల నుంచి లాభదాయకమైన వాణిజ్య పంటల వైపు మళ్లాలని మండల వ్యవసాయ అధికారిణి దీపిక కోరారు. ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం నర్సాపూర్ పట్టణంలోని రాయిరావు చెరువు కట్టపై, అలాగే నత్తనాయిపల్లి గ్రామంలో 'సమతుల్య నీటి వినియోగం – పంట మార్పిడి' అంశాలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కోతుల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగు రైతులకు ఒక వరమని, ఇది కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరిస్తూ.. రూ. 200 విలువైన మొక్కను కేవలం రూ. 20కే అందిస్తున్నామని, 90 శాతం రాయితీతో డ్రిప్పు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. అంతర పంటల సాగుకు ఎకరానికి రూ. 4,250 ఆర్థిక సాయంతో పాటు రైతు భరోసా అందుతుందని వివరించారు.

**పెట్టుబడి తక్కువ.. లాభాలు ఎక్కువ**

వరి సాగుతో పోలిస్తే ఆయిల్ పామ్‌తో రెట్టింపు ఆదాయం పొందవచ్చని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చని ఆయిల్ పామ్ కంపెనీ డైరెక్టర్ రంగనాయకులు వివరించారు. ఈ సందర్భంగా నత్తనాయిపల్లిలో రైతులు ఆయిల్ పామ్ సాగుపై మొగ్గు చూపారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, సర్పంచ్ ఉదయ్ కుమార్, ఇరిగేషన్ ఏఈలు శ్రీనిధి, మణిభూషణ్, ఏఈఓలు మోహన్, తేజస్విని, దుర్గాప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

– చెరువులకుంటల సంరక్షణ ప్రతిఒక్కరు బాధ్యత
– మండల సర్పంచ్ పోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటమియ



**ప్రజాజ్యోతి రేగోడు ( మే 9):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ శనివారం నాడు జగిర్యాల ,కొండాపూర్ చెరువు కట్ట దగ్గర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ రఘుపతి మాట్లాడుతూ చెరువులు, కుంటలకు సస్యరక్షణ చేపడుతామని అలాగే జగిర్యాల చెరువును పునరుద్ధరీకరణ పనులకు పై అధికారులతో చర్చిస్తామని తూములకు రక్షణ కల్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రేగోడు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటు మియా, వట్టిపల్లి మార్కెట్ ఏఎంసి డైరెక్టర్ ఎంఏ పాజిల్, మన ప్రియతమానం కొండాపూర్ సర్పంచ్ పండరి, జగిర్యాల సర్పంచ్ వీరమని, జగరాల మాజీ సర్పంచ్ పాంపాటి రాములు ముదిరాజ్,ఉప సర్పంచ్ బోయిని రమేష్ ముదిరాజ్, యువ నాయకులు బసవరాజ్, చిడిరే కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ దశరథ్ ఆయా గ్రామల ప్రజలు పాల్గొన్నారు

# నవవధువుల వివాహానికి పుస్తే మట్టెలు అందజేత

– మురికి శ్యాంసుందర్ రావు అరుణ దంపతులు

**మర్కూక్ మే 09(ప్రజాజ్యోతి)** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిన ఎల్లం కనకలక్ష్మిల ఇద్దరు కుమార్తెలు నవవధువులు దివ్య,కళ్యాణిల వివాహానికి శనివారం పుస్తే మెట్టెలు అందజేసి పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచారు పాములపర్తి వాస్తవ్యులు జగదేవపూర్ పిఎస్ హెచ్ఎం మురికి శ్యాంసుందర్ రావు అరుణ దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు పుస్తే మెట్టెలు అందజేయడం సంతోషంగా ఉందని,నూతన వధూవరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెక్కల రాములు,వార్డు సభ్యుడు చిన్న బోయిన మల్లేశ్, రాజయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జోనల్ రైల్వే స్టేషన్‌గా మనోహరాబాద్

– రైల్వే జోన్ మనోహరాబాద్ ఆనుకొని 300 ఎకరాల్లో టీజీఐసీ గిడ్డంగుల ఏర్పాటు
– వేగవంతంగా మనోహరాబాద్ రైల్వే జోన్ పనులు
– ఉత్తర తెలంగాణకు రైల్వేల దూసుకెళ్తున్న రైలు
– మెదక్ మొదలైన రైలు
– మనోహరాబాద్ నుంచి గజ్వేల్ నియోజకవర్గం మీదుగా సిద్దిపేట
కరీంనగర్ కొత్తపల్లి వరకు ఉత్తర తెలంగాణకు రైలు దూసుకెళ్తుంది
– రైల్వే జోన్ మనోహరాబాద్ లో ఉమ్మ రంగ కొనసాగుతున్న రైల్వే పనులు














**మనోహరాబాద్, 09 ( ప్రజా జ్యోతి )** తక్షణ మధ్య రైల్వే స్టేషన్ నుంచి ఉత్తర తెలంగాణకు రైల్వే మార్గం ఏర్పాటు పూర్తయింది. మెదక్ జిల్లాలోని రైల్వే జోన్ గా మనోహరాబాద్, పేరుగాంచింది మనోహరాబాద్ రైల్వే స్టేషన్ నుంచి జాతీయ రహదారి కొండ గజ్వేల్ సిద్దిపేట్ కరీంనగర్ కొత్తపల్లి రైల్వే లైన్లు పూర్తికావడంతో రైలు దూసుకెళ్తున్నాయి.. సికింద్రాబాద్ నుంచి మెదక్ రైలు రామాయంపేట వద్ద అక్కన్నపేట నుంచి మెదక్ చేరుకుంటుంది. సమయం 11 గంటలకు రైలు మనోహరాబాద్ కు చేరుకుంటుంది ఉత్తర తెలంగాణకు సిద్దిపేట్ కరీంనగర్ కొత్తపల్లి వరకు రైలు పరిగెలుతుంది. కేంద్ర ప్రభుత్వం రైల్వే మార్గాలు వేగవంతం చేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా రైల్వే ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తున్నాయని పలు జిల్లాల ప్రయాణికులు కేంద్ర ప్రభుత్వంపై గత ప్రభుత్వం టిఆర్ఎస్ పై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే రైల్వే మార్గం ఉంటే ఎంతో బాగుంటుందని పలువురు ప్రశంసలు కేంద్ర ప్రభుత్వంపై కురిపిస్తున్నారు. ఉత్తర తెలంగాణకు రైల్వే మార్గం ఎంతో మార్గదర్శమని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే జోన్ గా మనోహరాబాద్ ఏర్పాటు కావడంతో మనోహర రైల్వే స్టేషన్ కానుకను ఉన్న పర్తిబండ సి ప్రభుత్వ భూములు కొనుగోలు చేసి రైల్వే మార్గంగా ఇతర రాష్ట్రాలకు గిడ్డంగుల ద్వారా సరుకులు ఎగమతి చేయాలని ప్రభుత్వం జ్యోతి చేస్తుందని విషయం దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జోనల్ రైల్వే స్టేషన్ మనోహరాబాద్ గా ఏర్పాటు చేస్తున్నట్లు పలువురు ముచ్చటిస్తున్నారు.

# రైతుల కంటే ముఖ్యమైన బాధ్యత ఏముంది

– రైతులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నరు
– ఢిల్లీకి సంచులు మోస్తున్న సీఎం.. రైతులకు గన్ని సంచులు ఇవ్వలేడా..?
– కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు





**చిన్నకోదూరు, మే09, (ప్రజా జ్యోతి):–** రైతుల శ్రేయస్సు కంటే రాష్ట్ర ప్రభుత్వానికి మరో ముఖ్యమైన బాధ్యత ఏముందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరుపై మండిపడ్డారు. మండల కేంద్రంలోని అల్లీపూర్ సొసైటీలో నెల రోజులకు పైగా కొనుగోల్లు లేక పేరుకుపోయిన పొద్దుతిరుగుడు పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ రైతుబంధు సాగునీరు కరెంటు విత్తనాల విషయంలో అవస్థలు పడ్డ రైతన్నలు నేడు అందించినపంటను అమ్ముకునేందుకు సైతం ఇబ్బందులు పడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బిడ్డ నన్ను చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డికి రైతులంటే పట్టింపు లేదని రాష్ట్రవ్యాప్తంగా పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూసీ నది సుందరికరణ, ఫ్యూచర్ సిటీపై ఉన్న ప్రేమ రైతుల మీద ఎందుకు లేదంటూ ప్రశ్నించారు. కనీసం గన్ని సంచులను సరఫరా చేసే తెలివితేటలు ఈ ప్రభుత్వానికి లేవన్నారు. ఢిల్లీకి సంచులను మోస్తున్న రేవంత్ రెడ్డి రైతుల పంటలను కొనేందుకు సంచులు ఎందుకు ఇస్తలేవంటు ప్రశ్నించారు. పదేపదే పంట మార్పిడి చేయాలని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి నేడు పంటలను కొనడం లేదని ఎకరానికి పది క్వింటాళ్ళు పొద్దు తిరుగుడు పంట పండితే ఆరున్నర క్వింటాళ్ల పంటను మాత్రమే కొనుగోలు చేస్తామన్న నిబంధనను పెట్టి రైతన్నను గోసపెడుతున్నారన్నారు. రైతులకు సహాయం చేయని ప్రభుత్వం ప్రభుత్వమే కాదని 45 రోజులైనా ముఖ్యమంత్రి కొనుగోళ్ల ప్రక్రియపై రివ్యూ చేయలేదని అదేవిధంగా జిల్లా మంత్రులు ఒక్కరు కూడా ఎక్కడా రివ్యూ చేపట్టలేదన్నారు. రైతు ప్రభుత్వం అంటే రైతులకు భరోసా కల్పించాలి కానీ రైతులను ఇబ్బంది పెట్టొద్దు అన్నారు. ఒకసారైనా కల్లాల దగ్గరికి వచ్చారా రైతుల బాధలు తెలుసుకున్నారా అంటూ సీఎం రేవంత్ రెడ్డి తోపాటు మంత్రులను ప్రశ్నించారు. యూరియా కావాలంటే యాప్ పెట్టి రైతులకు యూరియా దొరకకుండా చేశారన్నారు. మిర్చి, కూరగాయలు, ఆయిల్ ఫామ్, ఆకుకూరలు పండించే రైతులు యూరియా కోసం ఎక్కడికి పోవాలంటు ప్రశ్నించారు. ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను సైతం జాలి పట్టినా తరుగు పేరుతో నష్టం చేస్తున్నారని, ఏ గ్రేడ్ వడ్లను కూడా బి గ్రేడ్ కింద కొంటూ అన్నదాతకు ఆర్థికంగా నష్టాన్ని కలిగిస్తున్నారన్నారని మండిపడ్డారు. సిద్దిపేట మార్కెట్ యార్డు కు తాళం వేసి మూడు రోజులైందని కనీసం లారీలను ఏర్పాటు చేయని చేతకాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఏసీ రూముల్లో కూర్చొని మంత్రులు పంటలను సూపర్ గా కొంటున్నామని అబద్ధాలు చెబుతున్నారన్నారు. అంత సూపర్ గా పంటలనుకుంటే రైతులు రోడ్డెక్కి ధర్నాలు ఎందుకు చేస్తున్నారు, నెలల తరబడి పంట కొనుగోలు కేంద్రాల్లో ఎందుకు ఉంటుందంటు ప్రశ్నించారు. పొద్దుతిరుగుడు మద్దతు ధర 7,720 ఉందని, కొనుగోలు సెంటర్లో పంట కొనుకపోవటంతో ప్రైవేట్ వ్యాపారులు ఐదువేల రూపాయలకు అడుగుతున్నారన్నారు. బయట అమ్ముకుంటే ఎకరానికి 27 వేల రూపాయలను అన్నదాత నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

**వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడిన హరీష్ రావు**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడారు. నలబైరోజులు దాటిన పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయకపోవడంతో పంట చదల పాలవుతుందని, రైతులు కొనుగోలు సెంటర్లలో ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సత్వరమే పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ విషయమై వేసే శాఖ మంత్రి హరీష్ రావుకు సానుకూలంగా స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లు వెంకట్ రెడ్డి, కనకరాజు, మెట్పల్లి సర్పంచ్ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మాజీ సొసైటీ చైర్మన్ కాముని, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉమేష్, నాయకులు కొండం రవీందర్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్, కాల్వ ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు తదితరులున్నారు.

# 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలి



**మిరుదొడ్డి, మే 9, (ప్రజా జ్యోతి ):** 2003 డీఎస్సీ ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపిటీఎఫ్) అక్బర్‌పేట భూంపల్లి మండల అధ్యక్షుడు పెరుమాండ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గౌరవ డివిజన్ బెంచ్ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ వర్తింప చేయాలని స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) వేయడం హేయమైన చర్య అని ఆయన విమర్శించారు. 01-09-2004కు ముందు నోటిఫికేషన్ జారీ చేసి అనంతరం నియామకాలు పొందిన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పాత పెన్షన్ విధానం అమలు చేస్తోందని గుర్తు చేశారు. కోర్టు తీర్పులు, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలని కోరారు.

# సోమవారం కొత్తూరులో తై బజార్ వేలం

– సర్పంచ్ సరిత గోవర్ధన్

**ములుగు,మే9(ప్రజా జ్యోతి)** ములుగు మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో సోమవారం రోజు జరిగే కూరగాయల మార్కెట్ తై బజార్ వేలం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ సరిత గోవర్ధన్ తెలిపారు. ఈ వేళలో పాల్గొనేవారు వేలం పాట పాడే ముందు 50 వేల రూపాయలు డిపాజిట్ చేయాలని,ఎవరైతే వేలం సొంతం చేసుకుంటారో వేలం పాడిన డబ్బులో సగం డబ్బులు ముందుగానే గ్రామపంచాయతీలో చెల్లించాలని తెలిపారు. వేలం దక్కని వారి డిపాజిట్ ను వెంటనే వారికి అందజేయనున్నట్లు చెప్పారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆమె గ్రామస్తులకు పిలుపునిచ్చారు.



# ఉరివేసుకొని వ్యక్తి మృతి

**చిన్నకోదూరు మే09,(ప్రజాజ్యోతి):–** మానసికంగా కలత చెంది వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధి రామునిపట్ల గ్రామంలో చోటుచేసుకుంది. చిన్నకోదూరు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కర్రె వంశీకృష్ణ (32) సిద్దిపేటలోని ప్రైవేట్ షోరూంలో సేల్స్ మెన్ గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా ఓ యువతితో వివాహ విషయం కొనసా గుతుండగా, కొద్దిరోజుల క్రితం యువతి పెళ్లికి నిరాకరించడంతో వంశీకృష్ణ కలత చెందాడు. శుక్రవారం రాత్రి భోజనం చేసిన అనంతరం గోధులకు వెళ్ళిన వంశీకృష్ణ శనివారం ఉదయం బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపులు తెరిచి చూడగా ఫ్యాన్ కు ఉరేసుకొని కనిపించాడు. కుటుంబ సభ్యులు వెంటనే సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## శ్రీరామపురం ఆలయ డైరెక్టర్ నర్సిములు ఆధ్వర్యంలో త్రాగునీరు, మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం

ముఖ్య అతిథిగా దౌలాపూర్ సర్పంచ్ పట్లోళ్ల విజయనిర్మల పాల్గొన్నారు





**యాలాల (మే 09) ప్రజా జ్యోతి :** మండలం పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల కోసం వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు,మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.శ్రీరామపురం (రసూల్‌పూర్) హనుమాన్ దేవాలయం డైరెక్టర్ మొగుడంపల్లి నర్సిములు పద్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి దౌలాపూర్ సర్పంచ్ పట్లోళ్ల విజయనిర్మల ముఖ్య అతిథిగా హాజరై ఉపాధి కూలీ మహిళలకు మజ్జిగ,త్రాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయనిర్మల శ్రీనివాస్ మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.అధికారుల సూచనల మేరకు ఉపాధి కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఎండలో పనిచేస్తున్న కూలీల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ, త్రాగునీరు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రెడ్డి చిన్న లక్ష్మి,దప్పు శైలజ,ఇంచార్జ్ ఫీల్డ్ అసిస్టెంట్ పాపయ్య,రెడ్డి అంజిలయ్య, దప్పు లాలప్ప,కృష్ణ గౌడ్,ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సును కోరే నాయకుడిపై కేసులు

- దాడులు దౌర్జన్యాలను అరికట్టే నాయకుడిపై మచ్చ పెట్టడమే
- వీరారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి




**తాండూరు మే 9 ప్రజాజ్యోతి :** తాండూర్ శాసనసభ్యులుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజల శ్రేయస్సును కోరే నాయకుడుగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముందుకు వెళ్తున్నాడని వీరా రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి గుర్తు చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్న నాయకుడి పేరు ప్రతిష్టలను దెబ్బతీయడం కోసమే బిఆర్ఎస్ నాయకులు చేసిన కుట్రలో భాగమే ఎమ్మెల్యే పై చేసిన కేసులని గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడిపై ఎలాగైనా బురద జల్లేందుకే బలవంతంగా వత్తిడి చేసి పోలీసులతో కేసు పెట్టించారని వీరా రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థుల ఫలితాలు ప్రకటించిన తర్వాతనే విజయం సాధించిన కౌన్సిలర్లను పలకరించడానికి కౌంటింగ్ ప్రాంగణంలోని విలేకరులు ఉన్న స్థానానికి వెళితే ఓర్వలేకనే కేసులు పెట్టించారని గుర్తు చేశారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎప్పుడు కూడా చట్టానికి విరుద్ధంగా ఏ పనులు చేయరని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దాడులు దౌర్జన్యాలు చేసే అలవాటు ఉండడంతోనే ఇతరులపై కూడ బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల శ్రేయస్సుతోపాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మనోహర్ రెడ్డికి మాయని మచ్చగా ఉంటాడని ఒరువలేక ఇలాంటి దుశ్చర్యలకు వడిగడుతున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే చేస్తున్న ఆగడాలు అందరికీ తెలుసని అలాంటి వ్యక్తులను ప్రజలు ఎప్పుడూ నమ్మరని గుర్తు చేశారు. కావాలని కేసులు పెట్టించిన అవి ఎన్నటికి నిలువని న్యాయం మా వైపు ఉంటుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

## శంకర్ నగర్ కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్టు మే 09(ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ లోని శంకర్ నగర్ కాలనీ లో నిర్మాణదాత నక్క శంకర్ గౌడ్ సహకారంతో నూతనంగా నిర్మించిన శంకర్ నగర్ కాలనీ ముఖద్వారాన్ని శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శంకర్ నగర్ కాలనీవాసులు కాలనీ ముఖద్వారాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయ మన్నారు. కాలనీకి ముఖద్వారాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా కాలనీ రూపురేఖలు కొత్తదనాన్ని సంతరించుకుంటాయన్నారు. తద్వారా కాలనీకి ఒక మంచి గుర్తింపు లభిస్తుంద న్నారు. శంకర్ నగర్ కాలనీ ముఖద్వారం నిర్మాణానికి ముందుకు వచ్చిన నక్క శంకర్ గౌడ్, కాలనీ గౌరవాధ్యక్షులు పెళ్ళకూరి సుబ్బారెడ్డి, అధ్యక్షులు యాకాల రాజ్ కుమార్, జనరల్ సెక్రెటరీ కే మా జనార్ధన్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మనస్ఫూర్తిగా అభినందించారు. దశలవారీగా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ కాలనీ సంక్షేమం కోసం కృషి చేయాలని అందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జకిడి రఘువీర్ రెడ్డి,శంకర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సదానందం గౌడ్‌ను పరామర్శించిన ఎంపీ డీకే అరుణ



**కొత్తూర్ మే 09 (ప్రజా జ్యోతి) :** కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి సదానందం గౌడ్ ఇటీవల తన కుమారుడిని కోల్పోయిన విషయం తెలుసుకున్న ఎంపీ డీకే అరుణ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి వెంట బిజెపి సీనియర్ నాయకులు అందే బాబయ్య, నాగరాజు చారి,అరవింద్ మీర్జా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న జాతర ఉత్సవాలు

- భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఏర్పాట్లు
- మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాం
- ఈనెల 15న రథోత్సవం, షీ దే ఉత్సవాలు
- శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి





**తాండూరు మే9 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ శ్రీ రేణుకా ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాలలో భాగంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునేందుకు మేకలు, కోళ్లను సమర్పించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల ఒకటి నుండి ప్రారంభమైన జాతర ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు.

అదేవిధంగా మహిళలకు ప్రత్యేకంగా స్నానాల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను ఆలయం ప్రాంగణముతో పాటు పరిసర ప్రాంతాలలో సిసి కెమెరాలతో నిఘా పెట్టామని గుర్తు చేశారు. ఈనెల 15న జరగబోయే రథోత్సవం షీడే ఉత్సవాలకు సైతం అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. రథోత్సవం రోజున భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో పార్కింగ్ తో పాటు భక్తుల రాకపోకల యందు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఈ జాతర ఉత్సవాలకు ఆలయ కమిటీ పాలకమండలి సభ్యులు కాపు సుజాత, చెవిటి నర్సింలు,పుట్టే నాయక్, జిన్గుర్తి రాజు గౌడ్, సాకలి రాజు రాయిపల్లి లక్ష్మి ల సహకారంతో జాతర ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నమన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న సర్పంచ్







- అనుమతి పత్రాలు అడిగితే అప్పనంగా పారిపోయారు
- అక్రమాలకు అడ్డుకట్ట వేస్తాం
- ఆగ్రహం వ్యక్తం చేసిన గిరిజనులు

**తాండూరు మే 9 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టిన నిర్వాహకులను గిరిజనులు అడ్డుకున్నారు. తాండూర్, పెద్దేముల్, యాలాల పరిధిలో కి వచ్చే ఈ ప్రాంతంలో గత కొన్ని నెలలుగా అక్రమంగా మట్టితో కాలు చేపట్టి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని బషీర్ మియా తాండ సర్పంచ్ మీనాక్షి ఆరోపించారు. కొన్ని ఎకరాలలో మట్టి తవ్వకాలు చేపట్టారు అనుమతి పత్రాలు ఇవ్వండి అంటూ నిలదీయడంతో పొంతన లేని సమాధానాలు చెప్తూ తహసిల్దార్ దగ్గర అనుమతులు తీసుకున్నామంటూ నాన్చుడు ధోరణిలో సమాధానం ఇచ్చారు. ఇట్టి విషయంపై సీరియస్‌గా ప్రశ్నించిన సర్పంచ్ మాటలకు భయపడిన నిర్వాహకులు భారీ యంత్రాలను తీసుకొని పరుగులు తీశారు. అనుమతి పత్రాలు చూపించమంటే అలా పోతున్నరేమని అడగ్గా ఇలాంటి సమాధానమివ్వకుండా పరుగులు పెట్టారు. ఇలా ఇంతటి అక్రమాలకు పాల్పడుతున్న అధికారుల కళ్ళు కనిపించడం లేదా అంటూ గ్రామ సర్పంచ్ ప్రశ్నించారు. ఓవైపు రైతుల పొలాలను ప్రభుత్వ భూమిని అప్పనంగా తొవ్వేస్తుంటే కాపాడాల్సిన అధికారులు కళ్ళు మూసుకున్నారా అంటూ ప్రశ్నించారు. ఇదంతా కూడా మాజీ సర్పంచ్ వచ్చేసిన ఆగడాలతోనే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. మైనింగ్, రెవెన్యూ అధికారుల నుంచి ఏ విధమైన అనుమతులు పొందలేదని అక్కడి గిరిజనులు కరాకండిగా చెప్పారు.

## డిపిసి నంబర్ లేకుండా సిలిండర్ డెలివరీలు..?

- కుల్కచర్ల గురుదత్త భారత్ గ్యాస్ ఏజెన్సీపై తీవ్ర ఆరోపణలు
- ఈ-కేవైసీ పేరుతో కొందరికి నిరాకరణ
- మరికొందరికి "డెలివరీ అయింది" అని మెసేజ్‌లు.. అసలు ఆ రహస్య లిస్ట్ ఎవరిది..?





**పరిగి, మే 09 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని గురుదత్త భారత్ గ్యాస్ ఏజెన్సీలో తీవ్ర అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని సామాజిక కార్యకర్త, హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్‌ఆర్‌పిపిసి) వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైని ఆరోపించారు. గ్యాస్ సిలిండర్ డెలివరీకి డిపిసి నంబర్ తప్పనిసరి, ఈ-కేవైసీ తప్పనిసరి అని అధికారులు చెబుతుంటే, మరి డిపిసి నంబర్ లేకుండానే కొందరి పేర్లపై "గ్యాస్ డెలివరీ అయింది" అంటూ మెసేజ్‌లు ఎలా వస్తున్నాయి..? ఈ-కేవైసీ చేయని వారి సిలిండర్లు ఎలా డెలివరీ అవుతున్నాయి..? అని ఆయన ప్రశ్నించారు.

ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్ చేసుకున్న వినియోగదారులు వారంరోజుల తర్వాత సిలిండర్ తీసుకోవడానికి ఏజెన్సీకి వెళ్తే, "మీకు ఇప్పటికే సిలిండర్ డెలివరీ చేశాం" అంటూ మెసేజ్‌లు చూపిస్తున్నారని తెలిపారు. కానీ వినియోగదారుల చేతికి మాత్రం సిలిండర్ చేరకపోవడం వెనుక భారీ అక్రమాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. గ్రామాల్లో గ్యాస్ వాహనాలు తిరుగుతూ "ఆఫీస్ నుండి మాకు లిస్ట్ వచ్చింది.. ఆ లిస్ట్‌లో పేర్లు ఉన్న వారికే సిలిండర్లు ఇస్తాం" అంటూ డెలివరీ బాయ్‌లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఉదయం 5 గంటల నుంచే 40 మంది వినియోగదారులు లైన్లో నిల్చున్నా, చివరికి కేవలం 8 లేదా 9 మందికే సిలిండర్లు ఇచ్చి మిగతావారిని వెనక్కి పంపిస్తున్నారని ఆరోపించారు.

ఆ రహస్య లిస్ట్ ఎవరు తయారు చేస్తున్నారు..? ఏ ఆధారంతో కొందరికి మాత్రమే సిలిండర్లు ఇస్తున్నారు..? సామాన్య వినియోగదారుల హక్కులను ఎవరి ఆదేశాలతో కాలరాస్తున్నారు..? అని ఆయన ప్రశ్నించారు.

ఈ-కేవైసీ లేదని చెప్పి ప్రజలను వెనక్కి పంపిస్తూనే, అదే వినియోగదారుల పేర్లపై "డెలివరీ పూర్తయింది" అని చూపించడం వినియోగదారులను మోసం చేయడమేనని మండిపడ్డారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, వినియోగదారుల హక్కుల ఉల్లంఘనతో పాటు ప్రభుత్వ నిబంధనలను బహిరంగంగా ధిక్కరించడం అని పేర్కొన్నారు. ఏజెన్సీలో బాధ్యులు అందుబాటులో ఉండరని, మేనేజర్ వివరాలు తెలియజేయరని, సిబ్బంది ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉంటాయని తెలిపారు. ప్రజలు ప్రశ్నిస్తే సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి, భారత్ గ్యాస్ జిల్లా మేనేజర్, ఆయిల్ కంపెనీ విజిలెన్స్ అధికారులు, కన్స్యూమర్ ప్రొటెక్షన్ అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైనీ డిమాండ్ చేశారు.

## 2వ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించండి



- రాష్ట్ర ముఖ్యమంత్రికి మెమోరాండం అందించిన కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్
- 110 కోట్లతో వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్ వాణిశ్రీ యాదవ్

**కోడంగల్ మే 9 ప్రజా జ్యోతి :** కోడంగల్ లోని వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణ కోసం 110 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం కోడంగల్ లోని వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణా శంకుస్థాపనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెండో వార్డ్ కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ పలు సమస్యలతో కూడిన వినతి పత్రని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందించారు, కొడంగల్ పట్టణంలోని పురాతనమైన 'గడిబావి శివాలయం' ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందని, ఆలయ పునరుద్ధరణతో పాటు, ముందున్న గుండం (పవిత్ర కోనేరు) బాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు, చకలోని బావి 6 బావుల సమాహారం కూడా శిథిలావస్థలో ఉందన్నారు. శివరాత్రి సమయంలో, మాలధారణ చేసే శివస్వాములతో సహా చాలా మంది భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారని, పూజారి నివాసం, అన్నదానాల కోసం వంటగదితో కూడిన పెద్ద భోజనశాల, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సుమారు రూ. 5.00 కోట్ల నిధులు మంజూరు చేయలన్నారు.బండల ఎల్లమ్మ బండ ఎల్లమ్మ ఆలయం నుండి తెలంగాణవాడి, కేజీబీవీ పాఠశాల మీదుగా గౌరారం రోడ్డు వరకు కొత్తగా నిర్మిస్తున్న రోడ్డుకు, సెంట్రల్ లైటింగ్ రూ. 1.00 కోటి అంచనాతో నిధులు మంజూరు చేయలన్నారు. బండ ఎల్లమ్మ ఆలయం, అయ్యప్ప స్వామి ఆలయాల పరిసరాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, తాగునీటి సౌకర్యం, కాంపౌండ్ వాల్స్, పార్కుల అభివృద్ధికి సుమారు రూ. 2.00 కోట్ల నిధులు మంజూరు చేయలని కోరారు. కొడంగల్ పట్టణంలో సుమారు 35 శాతం జనాభా యాదవ సామాజిక వర్గానికి చెందినవారు ఉన్నారని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నలుగురు యాదవ కౌన్సిలర్లు ఎన్నికయ్యారని జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ, సరైన సౌకర్యాల లేమి వల్ల ఈ వర్గం వెనుకబడి ఉందని, యాదవ సామాజిక వర్గం కోసం ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలన్నారు, 133 కేవి సబ్-స్టేషన్ వెనుక భాగంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించి, రూ. 2.00 కోట్లు మంజూరు చేయలని కోరారు. ముదిరాజ్ కమ్యూనిటీ స్మశాన వాటికను ఆక్రమణల నుండి రక్షించడానికి, కాంపౌండ్ వాల్ నిర్మించి, స్మశానవాటిక లోపల నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, లైటింగ్, షెడ్ ఏర్పాటుకు రూ. 2.00 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేయాలన్నారు. సి.సి. రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, అంగన్‌వాడీ భవనాలు, సి.సి. కెమెరాలు, ఐమాక్స్ లైటింగ్ పనుల కోసం రూ. 11 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. చాలా మంది పేదరికం కారణంగా ఒకే గదిలో ఇబ్బంది పడుతున్నారని, ఈ వార్డు కోసం ప్రత్యేకంగా 100 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని విన్నవించారు. పార్కు, శివాలయం, అయ్యప్ప స్వామి దేవాలయాల మధ్య ఉన్న 'వేద సిటీ' వంటి వెంచర్లలోని 10 శాతం ఖాళీ స్థలాన్ని పార్కు కోసం కేటాయించాలన్నారు. ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, ప్లే గ్రౌండ్ వంటి సౌకర్యాల కోసం రూ. 1 కోటి మంజూరు చేయాలని అభ్యర్థించారు. కొడంగల్‌లోని నిరుద్యోగ యువత కోసం స్థానికంగా ఏదైనా పరిశ్రమను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరారు. వినాయక చౌక్ నుండి కుమ్మరి వాడి వరకు ప్రతిపాదించిన 60 అడుగుల రోడ్డు విస్తరణ వల్ల పేదల ఇళ్లు దెబ్బతింటాయని, వారికి రెట్టింపు నష్టపరిహారం ఇవ్వాలని లేదా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విస్తరణ పరిమితిని తగ్గించాలని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందిస్తూ ఇచ్చిన సమస్యలకు నిధులు కేటాయించి వార్డు అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వార్డు 2లో ఎమ్మెల్యే శ్రీగణేష్ బస్తీ పర్యటన

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, మే 9 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం వార్డు-2 పరిధిలోని రసూల్‌పుర్ ఇందిరమ్మ నగర్, పోచమ్మ తల్లి ఆలయ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా బస్తీ పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రాంతాలను సందర్శించారు.పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి పలు సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని ఫోన్ ద్వారానే ఆదేశాలు జారీ చేశారు.నవ కంటోన్మెంట్ నిర్మాణం లక్ష్యంగా ప్రతి బస్తీలో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కరపత్రాల పంపిణీతో మోదీ సభకు ఆహ్వానం

- ఏనుగుల తిరుపతి





**బోయిన్ పల్లి, మే 9 (ప్రజాజ్యోతి) :** బోయిన పల్లిలో మోదీ సభ విజయవంతానికి బీజేపీ సమీక్ష సమావేశం జన సమీకరణపై నాయకులకు దిశానిర్దేశం ఓల్డ్ బోయిన పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మే 10వ తేదీన పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి భారీ స్థాయిలో జన సమీకరణ చేపట్టేందుకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ మోర్చా జనరల్ సెక్రటరీ నాగరాజు ముఖ్య ఇంచార్జ్‌గా హాజరై నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. సభకు బోయిన్ పల్లి డివిజన్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ సభకు ప్రజలను ఆహ్వానిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, రవికుమార్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, శంకర్, మనోజ్ యాదవ్, శేఖర్, రమేష్, బంటి, కార్తీక్, వెంకటేష్, సూర్య, లక్ష్మి, వేణు, పర్శరాములు, అనిల్, చందు, వరుణ్, వెంకటేశ్వర్లు, తిరుపతి, తేజ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, మే 9 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం అన్న నగర్‌లో నిర్వహించిన హనుమాన్ మహా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థించారు. అనంతరం ప్రాంతంలోని పలు వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## బషీరాబాద్ నూతన ఎస్ఐగా కే.విఠల్



**బషీరాబాద్ మే 09 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ గాకే. విఠల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ శ్రీశైలం యాదవ్ వికారాబాద్ ఎస్పీ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో కే.విఠల్ నియమించారు. బాధ్యతలుస్వీకరించిన అనంతరం ఎస్ఐ కే విఠల్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడటానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు పోలీసులతో సహకరించి చట్టాన్ని గౌరవించాలని ఆయన కోరారు.

# అంగన్వాడి కేంద్రంలలో పోషకాహార పంపిణీ ..

రాయికల్, మే 09 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలం, వడ్డెర కాలనీ గ్రామం అంగన్వాడీ కేంద్రములో శనివారం రోజున గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు



బాలింతలకు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కలిగించి వారికి 25 రోజులకు ఇంటికి సరుకులు బియ్యము పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతము, బాలామృతం ప్లస్సు, మురుకులు ఇంటికి ఇవ్వడము జరిగింది.. ఈ కార్యక్రమంలో తల్లులకు ఎండలు బాగా ఉన్నందున పిల్లలు తల్లులు తీసుకొనవలసిన జాగ్రత్తలు ఎక్కువసార్లు పానీయాలు వాటరు కొబ్బరి నీళ్లు తాగించవలెనని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత, వార్డు సభ్యులు మాధురి, ఆయమ్మ లక్షి , గర్భవతులు, బాలింతలు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు నిర్ధారణ పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యం...

జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్

రాయికల్,మే 09 (ప్రజా జ్యోతి)
ముందస్తు నిర్ధారణ పరీక్షలతో క్షయ వ్యాధి నివారణ సాధ్యమవుతుంది. అని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.. రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలోనీ ఇటుక బట్టి, కోళ్ళ ఫాంలో పనిచేసే కార్మికులకు శనివారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు..



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి లేకపోవడం, దగ్గు, బరువు తగ్గడం, రాత్రి జ్వరం తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలనీ అన్నారు. క్షయ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పరీక్షలు, మందులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లెందుల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ కడకుంట్ల భూమయ్య, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ , శుష్మ ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సరుకులు

రాయికల్, మే 9 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవులు సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు 3 నుండి 6 సంవత్సరాల



పిల్లలకు 25 రోజులకు ఇంటికి సరుకులు బియ్యం పప్పు నూనె గుడ్లు పాలు బాలామృతం ప్లస్ మురుకులు ఇంటికి ఇవ్వడం జరిగింది. 0 నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు తీయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూఎండలు బాగా ఉన్నందున తల్లులు పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎక్కువసార్లు నీరు కొబ్బరి నీరు తాగించవలెనని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, సెక్రెటరీ మహేష్,వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్లు జుంబర్తి జమున,బొడ్డుపెల్లి రమాదేవి,మండల నిషిత, ఏఎన్ఎం జలజ,ఆశా కార్యకర్తలు నాగిరెడ్డి లత, సూర మమత, పడిగెల లావణ్య, వివో ఏలు కవిత, రజియా,గర్భవతులు తల్లులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్‌లోడింగ్ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సుల్తానాబాద్, మే 9: (ప్రజా జ్యోతి)
జిల్లాలో ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను తక్షణమే పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.
శనివారం కలెక్టర్ జిల్లాలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం అన్‌లోడింగ్, నిల్వలు, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ల జనరేషన్



తదితర అంశాలను పరిశీలించారు. సమీకృత కలెక్టరేట్ సమీపంలోని అన్నపూర్ణ రైస్ మిల్‌తో పాటు పెద్దకల్వల, సుల్తానాబాద్ మండల పరిధిలోని పలు రైస్ మిల్లులను సందర్శించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుంచి నాణ్యమైన ధాన్యమే రైస్ మిల్లులకు తరలిస్తున్నందున ఎలాంటి ధాన్యం కోతలు విధించరాదని స్పష్టం చేశారు. ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలని, ట్యాబ్ ఎంట్రీలు 100 శాతం పూర్తి చేసి రైతుల ఖాతాల్లో త్వరితగతిన నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా నిల్వ ఉంచడంతో పాటు రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.
ఈ తనిఖీల్లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,మే,9:ప్రజాజ్యోతి.
ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో వేములవా డ పలు దేవాలయాలు అభివృద్ధి చేయడం జరుగుతుంది: చైర్మన్ పుల్కం రాజు హనుమంతుడి కృపాకటాక్షాలతో ప్రజలందరూఆయురారోగ్యాలతోసుఖ శాంతులతో వర్ధిల్లాలి చెర్మ న్ జైశ్రీరామ్ జై హనుమాన్ నామ స్మరణతో మారు మోగిన ఆధ్యా త్మిక క్షేత్రంహిందూ ధర్మ సంస్కృ తిని కాపాడుకోవ డంలో ప్రతి ఒ క్కరూ భాగస్వాములు కావాలని వేములవాడ మున్సిప ల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపుని చ్చారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వే ములవాడ పుణ్యక్షేత్రంలో హను మాన్ పెద్ద జయంతి వేడుక1sను పురస్క రించుకొని, హను మన్ దీక్షా సేవ సమితి ఆధ్వర్యం లో శనివారం శోభాయాత్రను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన చైర్మ న్, ఆంజనేయ స్వామి వారి చిత్రపటానికిపూజలునిర్వహించి యాత్రనుప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, ప్రభుత్వ విప్, శాస నస భ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నా యి.
రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తో పాటు అనుబంధ దేవాలయా లు అభివృద్ధి లక్ష్యంగా వెళ్లడం జరుగుతుంది. ప్రతి ఏటా కమిటీ సభ్యులు ఎంతో నిబద్ధతతో ఈ శోభాయాత్రను నిర్వహించడం అభినందనీయమని కొనియాడా రు. భక్తి భావం మనిషిలో క్రమశిక్ష ణను, సామాజిక స్పృహను పెం పొందిస్తుందని, ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో పాలుపంచుకోవ డం తన అదృష్టంగా భావిస్తున్నా నని హర్షం వ్యక్తం చేశారు. హనుమంతుడి






కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు, నగరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి వారికి పంచామృతాలు, క్షీరంతో శాస్త్రోక్తంగా అభిషేక ప్రక్రియను నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రారంభమైన శోభాయాత్ర జై శ్రీరామ్.. జై హను మాన్ నామస్మ రణతో వేములవా డవీధులన్నీమారుమోగిపోయాయి.భక్తులజయజయధ్వా నాలు, బాజాభజంత్రీలకోలాహలంమద్య యాత్రకనులపండువగాసాగింది. ఈ వేడుకల్లో అయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు కొండ రాజశేఖర్, కొక్కుల బాలకృష్ణ, నాయకులు బోనాల శివ, మూడపెల్లి నాగరాజు, సనుగుల సత్యం, ఎడ్ల శ్రీనివాస్, గోపు రాజేశం, మరిగడ్డ లచ్చయ్య, పోతారం సాయి తదితరులతో పాటు హనుమాన్ దీక్ష సేవ సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహారాణా ప్రతాప్ జయంతి

వేములవాడ మే 9 ప్రజా జ్యోతి
మహారాణా ప్రతాప్ సింగ్ 9 మే 1540 రోజున కుంబల్ గడ్ కో టా లో మహారాణాఉదయసింగ్ రాణి జైవంత బాయి దంపతులకు జన్మించాడు 1572 మార్చి ఒకటవ తేదీన మేవారు రాజుగా పట్టాభిషేకం జరిగింది రాజస్థాన్లోని మేవార్ రాజ్యానికి 13వ రాజపుత్ర రాజు మొగల్ చక్రవర్తి అక్బర్ అధికృతను అంగీకరించకుండా చివరి శ్వాస వరకు స్వతంత్రం కోసం తన రాజ్యాన్ని కాపాడుకోవడం కొరకు పోరాడిన ధీరోదాత్తుడు మహరా ణ ప్రతాప సింగ్ 1576లో జరిగిన ప్రసిద్ధ హల్దిగట్ యుద్ధం లో అక్బర్ సైన్యంతో ఒంటరిగా పోరాడి రాజపుత్ శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచారు అక్బర్ తన రాజ్యాన్ని విస్తరించడంలో భాగంగా రాజపుత్ర రాజులను లొంగదీసుకుంటున్న సమయంలో ప్రతాప సింగ్ మోఘాలులలకు తలవంచలేదు అక్బర్ తరపున రాజా మాన్ సింగ్ నేతృత్వంలో భారీ సైన్యంతో యుద్ధంలోకి రాగా ప్రతాప్ సింగ్ తన సైన్యంతో వారిని ఓడించాడు మహారాణ ప్రతాప్ సింగ్ తన యొక్క విజయాలకు అత్యంత నమ్మకమైన గుర్రం హల్దీ ఘాట్ యుద్ధంలో గాయపడిన తన యజమానిని సురక్షితంగా రక్షించి చివరికి ప్రాణాలు విడిచింది హల్దీ ఘాట్ యుద్ధం తర్వాత అడవుల్లోకి వెళ్లిన మహారాణా ప్రతాప్ సింగ్ (గేరెల్లా) మెరుపు దాడి విద్య తంత్రాలను ఉపయోగించి నిరంతరము వారిని వేదించాడు 1579 తర్వాత కుంభల్ ఘడ్ ఉదయపూర్ గోగుండ పశ్చిమ మేవార్ ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకున్నాడు 1597 జనవరి 19వ తేదీన 56 ఏళ్ల వయసులో చావంద్ లో మరణించాడు మహారాణా ప్రతాప్ త్యాగము రాజపుత్ శౌర్యము మరియు స్వతంత్ర కాంక్ష భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి ఆయన ఒక గొప్ప యోధుడు మాత్రమే కాకుండా ప్రజలకు గొప్ప రాజుగా పరిగణింపబడుతాడు




# జంగంరెడ్డిపల్లె గ్రామంలో పెద కుటుంబ ఆడబిడ్డ వివాహనికి పది వేల రూపాయల టేక్ మంచాలను అందజెసిన బెంద్రం.తిరుపతిరెడ్

ఇల్లంతకుంట మే 9(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోనీ జంగంరెడ్డీ పల్లె గ్రామంలో పేద కుటుంబ నాంపల్లి.తిరుపతి – రమ గార్ల కుమార్తె భార్గవి ( ఆరాధ్య) – రాకేశ్ గార్ల వివాహనికి టేక్ మంచాలు పది వేల రూపాయల వస్తువులను బి టి అర్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు, సహాయాలు అందిస్తూనేవుంటా మన్నారు. గ్రామాలలోని సేవా ప్రతినిధులు , యువకులు సమాచారమాం దించలన్నారు. ఈ సహాయ పుణ్య సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు నాయకులు సర్పంచ్ పండుగ.సునీత –తిరుపతి , నాంపల్లి .బాలయ్య , పండుగ.మహేష్ ,



మల్లయ్య విజయ్ , శ్రీనివాసు తదితరులు నూతన వధువును ఆశీర్వదించి నారు.

# ప్రతి గింజను కొనుగోలు చేస్తాం.

చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్‌రావు

సుల్తానాబాద్, మే 9 : (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల సింగిల్ విండో పరిధిలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతోందని సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్‌రావు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 200 మంది రైతుల నుంచి 20,548 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు.
శనివారం చిన్నకల్వలోని సింగిల్ విండో కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా ధైర్యంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ సందర్భంగా చిన్నకల్వల సింగిల్ విండో స్పెషల్ ఆఫీసర్ ముఫాసిర్ అహ్మద్‌ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఆయన సేవలను




కొనియాడుతూ కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించారని ప్రశంసించారు.
కార్యక్రమంలో సీఈవో రమేష్, వైస్ చైర్మన్, కార్యవర్గ సభ్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# పెర్టిలైజర్ షాప్ ప్రారంభించిన మార్కెట్కమిటీ చైర్మన్.



వేములవాడ,మే,9:ప్రజాజ్యోతి.
వేములవాడ రూరల్ మండలం హనుమాజీ పేట గ్రామంలో సుప్రీత్ రామ్ ఫర్టిలైజర్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ వేములవాడ రూరల్ మండలం సోషల్ మీడియా కన్వీనర్ చిలుక ప్రభాకర్ హనుమాజీ పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# యువత మహిళలు విద్యా వంతులు రాజకీయాల్లోకి రావాలి.

వేములవాడ,మే,9:ప్రజాజ్యోతి.
దేశ భవిష్యత్తును నిర్మించేది యు వత సమాజానికి సమానత్వ దిశ చూపేది మహిళాశక్తి ప్రజాస్వా మ్యానికి బలమైన పునాది వేసే ది విద్యావంతుల నాయకత్వం. అందుకే నేటి భారత రాజకీయా ల్లో యువత, మహిళలు, చదు వుకున్న సామాజిక బాధ్యత గల వ్యక్తులు పెద్దఎత్తున ముందుకు రావాల్సిన అత్యవసర సమయం వచ్చింది. రాజకీయాలు కొందరి కుటుంబా లకు, కొందరి వర్గాలకు మాత్రమే పరిమితం కాకూడదు ప్రజల స మస్యలు తెలిసిన యువనాయ కత్వం, సమాజ బాధ్యత తెలిసిన మహిళా నాయకత్వం, రాజ్యాంగ విలువలు తెలిసిన విద్యావంతు ల నాయకత్వం పెరిగితేనే



దేశం లో నిజమైన సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది. యువత రాజకీయాల్లోకి రావాలి

నిరుద్యోగం,విద్య,ఉపాధి,సాంకేతిక అభివృద్ధి కోసంమహిళలు నాయకత్వం వహించాలి భద్రత, సమానహక్కులు,కుటుంబ సామాజిక పురోగతి కోసం విద్యా వంతులు పాల నలోకి రావాలి అవినీతి తగ్గి పారదర్శకత పెరగ డానికిఓటు వేయడం మాత్రమే కాదు నాయ కత్వం వహించడం కూడా ప్రజా స్వామ్యం లో భాగ మేసమాజం లో వెనుక బడిన వర్గాలు, బీసీ లు, ఎస్సీలు, ఎస్టీ లు, మైనార్టీలు, మహిళలు అంద రికీ సముచిత ప్రాతినిధ్యం దక్కా లంటే రాజకీయాల్లోకి కొత్త తరం రావాలిరాజకీయా ల్లోమార్పువస్తేనేపాలనలో పారదర్శకతవస్తుంది సామాజికన్యాయంబలపడుతుందిరాజ్యాంగలక్ష్యా లునిజమవుతాయి

# మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వ కంగా కలిసిన బేగంపేట గ్రామస్తులు

రామగిరి, మే 09 (ప్రజాజ్యోతి) :
ముత్తారం మండలంలో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాలకు వెళ్తున్న సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును బేగంపేట గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ అభివృద్ధికి మంత్రి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ తీసుకుంటూ అభివృద్ధి పనులకు సహకరిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి శివ, కుంట బక్కయ్య, బొంతల రమేష్, రుద్రవేణ మల్లేష్, కట్టగోని పోచాలు, అంకితి కుమార్ లతో పాటు స్థానికులు అబ్రార్, గోగుల శంకర్, ఏట రామేష్, జెట్టవేన రంజిత్, పోతారవేన శంకర్, బందారపు కుమార్,



ఇల్లందుల బాపు, కేసనగొట్టు సాయిరాం, కేదారి, కట్టగోని రాజు, కొట్టే భూమయ్య, చీర్ల మల్లయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాచుపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

కొడిమ్యాల, మే 09 (ప్రజాజ్యోతి):
మండలం నాచుపల్లి గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 220



మందికి డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి, భరత్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, గూడూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

చికెన్ సెంటర్, శివాలయ చోరీల్లో ప్రమేయం ఉన్నట్లు గుర్తింపు

బుగ్గారం, మే 09 (ప్రజాజ్యోతి):
మండలంలోని పలు దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మండలంలోని చిన్నాపూర్ గ్రామానికి చెందిన ఎనగంటి గంగయ్య తన చికెన్ సెంటర్‌లో దొంగతనం జరిగి రూ.12,500 నగదు అపహరించబడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో చిన్నాపూర్ గ్రామానికి చెందిన గట్టు రాజేందర్ ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించినట్లు ఎస్సై వెల్లడించారు. అలాగే ఇదే వారంలో బుగ్గారం ఎక్స్‌రోడ్ వద్ద ఉన్న ద్వికోటి శివాలయంలో జరిగిన చోరీ ఘటనలో కూడా అదే నిందితుడి ప్రమేయం ఉన్నట్లు అనుమానం వ్యక్తం కావడంతో విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో శివాలయంలో రూ.5,800 నగదు దొంగతనం చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుంచి రూ.5,800 నగదును స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణతో పాటు నిందితుల గుర్తింపులో పోలీసులకు సహకారం అందుతుందని తెలిపారు.

# బుగ్గారం మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

బుగ్గారం, మే 9 (ప్రజాజ్యోతి ):
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మంజూరైన ఈ పనులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ



నాయకులు మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మండల కేంద్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల కేంద్రంలోని అన్ని కాలనీల్లో దశలవారీగా సీసీ రోడ్లు నిర్మించి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారి సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

సుల్తానాబాద్, మే 9 : (ప్రజా జ్యోతి)
హనుమాన్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. గ్రామంలోని శంభు లింగేశ్వర స్వామి దేవాలయం, హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు.
ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఊరేగింపుగా తీసుకెళ్లగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల



నుంచి వృద్ధుల వరకు మహిళలు, యువకులు భక్తి పారవశ్యంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డప్పు వాయిద్యాలు, భజనలు, కోలాటాలు, కాషాయ జెండాలతో గ్రామ వీధులన్నీ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.
“జై శ్రీరామ్.. జై హనుమాన్” నినాదాలతో పూసాల గ్రామం మార్మోగిపోయింది. శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగగా మహిళలు టెంకాయలు కొట్టి, హారతులతో స్వాగతం పలికారు. యువకులు క్రమశిక్షణతో పాల్గొని శోభాయాత్రను విజయవంతంగా నిర్వహించారు.
భక్తులకు నిర్వాహకులు చల్లని నీరు, పానీయాలు, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ హనుమాన్ జయంతి వేడుకలు యువతలో భక్తి, దేశభక్తి, ధైర్యసాహసాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాదికంటే ఈసారి మరింత వైభవంగా శోభాయాత్ర నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

నిరుపేదల సొంతింటి కల

## కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం: ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి మే09(ప్రజా జ్యోతి)** నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు కాలం రమాదేవి ఇంటి నిర్మాణం పూర్తి అవ్వడంతో, శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించుకున్న ఇంటి యజమానులకు నూతన వస్త్రాలు అందజేసి, అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవటం, నిర్మాణం పూర్తి అవ్వటం, నిరుపేదలకు చిరకాల వాంఛ కోరిక తీరిందని అన్నారు. ప్రతి ఒక్కరూ కోరుకునేది ఇల్లు పర్మినెంట్ గా ఉండాలని,అది కాంగ్రెస్తోనే సాధ్యం అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత,కాజా శ్రీను, ఇమామ్, డి ఎన్ చారి, ఆంగోతు రామారావు, చిట్టెమ్మ, వార్డ్ కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కన్నుల పండువగా జీవద్వజ, గంగమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**కారేపల్లి, మే 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని లింగం బంజర- రామలింగాపురంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో జీవ ధ్వజ యంత్ర పుణప్రతిష్ట,గంగమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు.సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ,నిర్వాహక కమిటీ,ప్రముఖ పురోహితుడు పెమ్మరాజు అచ్యుత రామారావు శర్మతో కలిసి వేద పండితులు నాగసాయి శర్మ,కిరణ్ కుమార్ శర్మ,ఆదిత్య శర్మ,రాము శర్మలు మూడు రోజులపాటు ఈ ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక పూజలు శాస్త్రోతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ,కర్మణ, పుణ్యాహవచనం, గర్తన్యాసము,జీవద్వాజ యంత్రస్థాపన,ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్టాపన, పూర్ణహుతి,మండప ఉద్వాసనలు,ఆశీర్వచనము కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు లింగం బంజార,రామలింగాపురం గ్రామస్తులతో పాటు సమీప గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రతిష్ట కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి

## శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయండి



**కారేపల్లి, మే 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం పాటిమీద గుంపు గ్రామంలో మే 17 నుంచి 19 వరకు జరగనున్న ప్రజానాట్యమండలి పాటల శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయాలని సిపిఎం వైరా కార్యదర్శి భూక్యా వీరభద్రం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సింగరేణి మండల కమిటీ సమావేశం శనివారం ఎర్రబోడులో ఎండి ఇస్మాయిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా కలలను ప్రోత్సహించడం ప్రత్యామ్నాయ సంస్కృతి అభివృద్ధి చేయడానికి ప్రజానాట్యమండలి నిర్వహించే శిక్షణ శిబిరం ఉపయోగపడుతుందని ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా కలల అభివృద్ధి కోసం శ్రమైక జీవన సౌందర్యాన్ని శ్రమజీవుల కష్టాలను ఆవిష్కరించే ప్రజా కళలు ప్రజలకు ఉపయోగపడతాయని అందుకోసం పాటిమీద గుంపులో జరిగే శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, మండల కమిటీ సభ్యులు దాసరి మల్లయ్య,వల్లబోయిన కొండల్ రావు,కేశ గాని ఉపేందర్, శాఖ కార్యదర్శి కరపటి సీతారాములు తేజ వత్ చందర్, బానోతు కిషన్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ధారావత్ వినోద్ కుమార్, ఎజ్జు యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

- పోగొట్టుకున్న రూ. 3.5 లక్షల బంగారు బ్రాస్లెట్‌ను భక్తునికి అప్పగించిన దేవస్థానం అధికారులు



**భద్రాచలం, మే 9 (ప్రజాజ్యోతి):** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో భక్తుడికి చెందిన విలువైన బంగారు బ్రాస్లెట్ తిరిగి అందజేసి దేవస్థానం అధికారులు నిజాయితీకి నిదర్శనంగా నిలిచారు. రాజమండ్రి నుంచి రామయ్య దర్శనార్థం భద్రాచలం వచ్చిన వీర బ్రహ్మానంద స్వామి అనే భక్తుడు దర్శనం సమయంలో తన బంగారు బ్రాస్లెట్‌ను ప్రమాదవశాత్తూ పోగొట్టుకున్నారు. దీనిపై ఆయన ఆలయ అధికారులకు సమాచారం అందించారు. ఇదే సమయంలో కొత్తగూడెంకు చెందిన వెంకటేశ్వర్లు అనే భక్తుడికి ఆలయ పరిసర ప్రాంతంలో బంగారు బ్రాస్లెట్ దొరికింది. ఆయన భద్రాచలానికి చెందిన జి. వెంకటేశ్వరరావు సహకారంతో వెంటనే ఆ బ్రాస్లెట్‌ను దేవస్థానం అధికారులకు అప్పగించారు. తదుపరి విచారణ అనంతరం ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, ఎస్పీఎఫ్ సిబ్బంది సమక్షంలో పోగొట్టుకున్న బంగారు బ్రాస్లెట్‌ను అసలు యజమాని వీర బ్రహ్మానంద స్వామికి అందజేశారు. కాగా ఆ బ్రాస్లెట్ విలువ సుమారు రూ. 3.5 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. తమకు దొరికిన విలువైన ఆభరణాన్ని నిజాయితీగా తిరిగి అప్పగించిన వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావులను దేవస్థానం అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. భక్తులు కూడా వారి నిజాయితీని ప్రశంసించారు.

# పని వేళలు మార్చండి మహాప్రభో

- నిప్పుల కొలిమిలో నల్ల సూరీల్ల వెతలు
- ఎండ వేడిమికి మొరాయిస్తున్న భారీ యంత్రాలు
- సేఫ్టీ నిబంధనలు, మౌలిక వసతులు కల్పించాలి
- సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు
- వల్లూరు వెంకటరత్నం, మాచారపు లక్ష్మణరావు



**మణుగూరు, మే 09 (ప్రజాజ్యోతి) :** భానుడి భగభగలతో మణుగూరు బొగ్గు గనులు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. పెరిగిన ఉష్ణోగ్రతల దృష్ట్యా కార్మికుల క్షేమం కోసం తక్షణమే పని వేళల్లో మార్పులు చేయండి మహాప్రభో అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. శనివారం స్థానిక శ్రామిక భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు వల్లూరు వెంకటరత్నం, మాచారపు లక్ష్మణరావు కార్మికుల వెతలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రచండ భానుడి ప్రతాపంతో నిప్పుల కొలిమిని తలపిస్తుండటంతో నల్ల సూరీల్లు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపరితల గనుల వద్ద 48 డిగ్రీల నుండి 50 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాపోయారు. దీంతో సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారన్నారు.

**మొరాయిస్తున్నయంత్రాలు :**
విపరీతమైన ఎండల నేపథ్యంలో కార్మికుల ఆరోగ్యమే కాకుండా ఖరీదైన భారీ యంత్రాలు కూడా మొరాయిస్తున్నాయని అన్నారు. అంతేకాకుండా అవి దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు. అందుకు నిదర్శనమే ఇటీవల కే.సి.హెచ్.పీలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎండ వేడిమికి టిప్పర్ దగ్ధమైందని గుర్తు చేశారు. సంస్థ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని సూచించారు.

**పని వేళల్లో మార్పులు, సేఫ్టీ నిబంధనలు, మౌలిక వసతులు కల్పించాలి :**
ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి షిఫ్ట్, సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు రెండవ షిఫ్ట్ పని వేళలు మార్పు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏసీ రెస్ట్ షెల్టర్లను ఓపెన్ కాస్ట్ గనుల వద్ద ఏసీ సౌకర్యంతో కూడిన విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మైన్స్ సేఫ్టీ డైరెక్టర్ జనరల్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ సేఫ్టీ నిబంధనలు అమలు చేయాలని అన్నారు. పని ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు చల్లని నీరు, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిరంతరం అందుబాటులో ఉంచుతూ మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. ఒక వైపు రాష్ట్రమంతా ఎండలకు జనం ఇళ్లకే పరిమితమవుతుంటే, దేశానికి వెలుగులు పంచే చీకటి సూరీల్లు మాత్రం వడకాటుకు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి ఉత్పాదకాల పైన ఉన్న దృష్టి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలకు మించి ఉత్పత్తి సాధించి మణుగూరు ఏరియాను ఎప్పుడూ ముందు వరసలో నిలిపే కార్మికుల పైన లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మికుల సంక్షేమాన్ని బాధ్యత కలిగి పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్.సి.యూ - సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు విల్సన్ రాజ్, మహమ్మద్ ముజఫర్, సాయి కృష్ణ, కేంద్ర కమిటీ సభ్యులు సుమన్ తదితరులు ఉన్నారు.

## చెరువు మట్టి పంట పొలాలకు పౌష్టికాహారం

- ధనసరి పుల్లయ్య



**కారేపల్లి, మే 9, ప్రజాజ్యోతి:** చెరువు మట్టి పంట పొలాలలో వేసుకోవడం వల్ల భూమిలో పోషకాలు పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చు, పంట పొలాలకు పౌష్టికాహారం లాంటిదని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం అప్పాయిగూడెం చెరువు నందు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూములలో చెరువు మట్టిని వేసుకోవడం వల్ల పోషకాలు పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్,ఇరిగేషన్ డి ఈ వెంకట్ నాయక్ , ఇరిగేషన్ ఏఈలు నాగయ్య, అప్పారావు, అప్పాయిగూడెం ఏఈవో మున్ని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైరా ఏమ్మెల్యే రాందాస్

## నాయక్ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**కారేపల్లి, మే 9, ప్రజాజ్యోతి:** వైరా ఏమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ - లలిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలనుశనివారం సింగరేణి మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జంట అందరికి ఆదర్శంగా ఉండి, అష్టైశ్వర్యలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బానోత్ హీరాలాల్, మోతి వీరాస్వామి, అంగోత్ మాత్య, నునవత్ కిరణ్,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు గుగులోత్ భీముదు నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ. హనీఫ్, మండల కిసాన్ ఖేత్ అధ్యక్షులు కడియాల సుధాకర్, మేదరి రాజ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ నాయక్ సార్ చెప్పిన ప్రకారం

## మనకు మొత్తం నలుగురు ఏఈలు ఉన్నారట

- అప్పారావు, నాగయ్య, సందీప్, రాజీవ్ గాంధీ
- ప్రోగ్రాంలో ఈ నలుగురు పాల్గొన్నారట
- పంట అవశేషాలను కాల్చొద్దు - జిల్లా వ్యవసాయ అధికారి



**కారేపల్లి, మే 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం పరిధిలోగల సింగరేణి, అప్పాయిగూడెం గ్రామాల పరిధిలోగల పంట పొలాలను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడు తూ వరి, మొక్కజొన్న పంటలను కోసిన అనంతరం ఆ పంట అవశేషాలను కాల్చకూడదని వాటిని కాల్చకుండా భూమిలో కలిగి దున్నటంవలన భూమిలో పోషకాలు పెరుగుతాయని, పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల పర్యావరణానికి, నేలకు, రైతు ఆదాయానికి ఎంతో నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మున్ని, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి బాబా సేవలు అమూల్యమైనవి

- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత




**సత్తుపల్లి మే09(ప్రజా జ్యోతి)** భగవాన్ శ్రీ సత్యసాయి ప్రశాంతి సేవా సమితి సేవలు అమూల్యమైనవని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత అన్నారు. సత్య సేవ ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ లో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి బొంతు సుమలత హాజరై ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సాయిబాబా భక్తులు చేసే సేవలు స్థిరంగా ఉంటాయని, ఎండ వేడిమి దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేయడం ఆనందమని, మజ్జిగ తాగడం వలన ప్రయాణికులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కలుగుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,ప్రయాణికులు ఉన్నారు.

## ప్రజల ప్రాణాలకు భరోసా ఎక్కడ..?

- భద్రాచలం రెండో వంతెన అప్రోచ్ రోడ్డుకుంగిపోవడంతో ఆందోళన
- కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టుపై నాణ్యత సందేహాలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 9(ప్రజాజ్యోతి):** భద్రాచలం వద్ద గోదావరి నదిపై నిర్మించిన రెండో వంతెన అప్రోచ్ రోడ్డు చిన్నపాటి వర్షానికే కుంగిపోవడం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు ప్రధాన అనుసంధాన మార్గంగా నిలిచిన ఈ వంతెనలో ప్రారంభ దశలోనే లోపాలు బయటపడటం నిర్మాణ నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రమాద సూచనలు కనిపించడంతో అధికారులు వెంటనే రాకపోకలను నిలిపివేయగా, మొత్తం ట్రాఫిక్‌ను పాత వంతెనపైకి మళ్లించారు. ఇటీవల కురిసిన వర్షాలకు సారపాక వైపు ఉన్న అప్రోచ్ రోడ్డు ఒక్కసారిగా కుంగిపోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. భారీ వాహనాల రాకపోకలు సాగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడం ప్రమాద తీవ్రతను గుర్తు చేస్తోంది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. భద్రాచలం రెండో వంతెన నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఏళ్ల తరబడి సాగిన నిర్మాణ పనుల అనంతరం ఇటీవలే ప్రజల వినియోగానికి అందుబాటులోకి వచ్చిన ఈ వంతెన ఇప్పుడు మొదటి వర్షానికే సమస్యలను ఎదుర్కొనడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టులో ఇలాంటి పరిస్థితి నెలకొనడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అప్రోచ్ రోడ్డు కుంగిపోవడానికి సరైన మట్టిస్థిరీకరణ లేకపోవడమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షపు నీరు రోడ్డు అడుగు భాగంలోకి చేరడంతో మట్టి బలహీనపడి రహదారి కుంగిపోయిందని భావిస్తున్నారు. నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పూర్తి స్థాయి పనులు ముగియకముందే వంతెనను ప్రజల వినియోగానికి తెరిచారా అనే చర్చ కూడా సాగుతోంది. ప్రస్తుతం అధికారులు దెబ్బతిన్న ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేసి మరమ్మతు పనులు చేపడుతున్నారు. అయితే తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, వంతెన మొత్తం నిర్మాణ నాణ్యతపై సాంకేతిక నిపుణులతో సమగ్ర పరిశీలన చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

నిత్యకల్యాణంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**భద్రాచలం టౌన్ , మే 9 ప్రజాజ్యోతి** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శనివారం ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసార్చన నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా ఈ కల్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామి వారికి విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు .

# కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

**మొదటిపేజీ తరువాయి..**

2024-25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ.50కోట్లు అని అన్నారు. తిప్పి తిప్పి రూ.84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతందా అని ప్రశ్నించారు. నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బ్జడెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ.11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనునలకు అయిన ఖర్చు రూ.3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని



విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు. అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

## మైనార్ బాలికపై అత్యాచరం జరిపినట్లు ఫిర్యాదు

హైదరాబాద్,మే9(ప్రజాజ్యోతి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై



అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంతకుముందు కూడా కాలేజీలో ఒక విద్యార్థిపై దాడి చేసి భగీరథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే భగీరథ్‌పై పాత వివాదాల నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో చేసిన ట్వీట్ ఇప్పుడు మళ్ళీ వైరల్‌గా మారింది. భగీరథ్‌ను ఇరాక్ మాజీ నియంత సద్దాం హుస్సేన్ కుమారుడు ఉదయ్ హుస్సేన్‌తో పోలుస్తూ ఆర్జీవీ అప్పట్లో చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

# ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు

**సమగ్ర నీటి నిర్వహణ, లిఫ్ట్ ఇరిగేషన్, ఆయకట్టు పరిరక్షణపై సూచనలు**

**సాగునీటి నిర్వహణపై అధికారులు, రైతుల ముఖాముఖి**

**46.67 కి.మీల దుబ్బాక ప్రధాన కాలువ నిర్మాణం పూర్తి, 25 వేల ఎకరాలకు సాగునీరు**

**ప్యాకేజీ-4 లో తుక్కాపూర్ వద్ద అదనపు టీఎంసీ ఓపెన్ పంప్ హౌస్ నిర్మాణం 79 శాతం పూర్తి**

తొగుట మే 09 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఉన్న ప్యాకేజి-4 అదనపు టీఎంసీ ఓపెన్ పంప్ హౌస్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో ఇరిగేషన్ అధికారుల అవగాహన మరియు ముఖాముఖి కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో ఇరిగేషన్ అధికారులు సిద్దిపేట జిల్లాలో సాగునీటి రంగంలో నీటిపారుదల శాఖ సాధించిన ప్రగతిని, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలను రైతులకు వివరించారు. ప్రధానంగా వ్యవసాయంలో సమగ్ర నీటి నిర్వహణ ఆవశ్యకత, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, ఆయకట్టు పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం రైతులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, క్షేత్రస్థాయిలో రైతుల సలహాలు, సూచనలతో పాటు వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

**సమగ్ర ప్రగతి నివేదిక ప్రధాన అంశాలు**

సిద్దిపేట డివిజన్ మూడు లో నీటి పారుదల శాఖ సమగ్ర ప్రగతి నివేదిక ప్రకారం ప్యాకేజీ-12 లో







46.67 కిలోమీటర్ల మేర దుబ్బాక ప్రధాన కాలువ నిర్మాణం వంద శాతం పూర్తి అయి 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతోందని, భూగర్భ పంప్ హౌస్ ద్వారా 43 మెగావాట్ల సామర్థ్యం గల 8 భారీ మోటార్ల ద్వారా ప్రతిరోజూ 0.8 టీఎంసీల నీటిని మల్లన్న సాగర్‌లోకి పంపింగ్ చేస్తున్నామన్నారు. ప్యాకేజీ-12 లో పైప్ నెట్‌వర్క్ ద్వారా ఎత్తైన ప్రాంతాలకు సాగునీరు అందించే ఈ పనులు 82 శాతం పూర్తయ్యాయని దీని ద్వారా 21 గ్రామాల్లోని 17 వేల 378 ఎకరాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్యాకేజీ-4 లో అదనపు టీఎంసీ ద్వారా మల్లన్న సాగర్ జలాశయాన్ని త్వరగా నింపేందుకు తుక్కాపూర్ వద్ద ఓపెన్ పంప్ హౌస్ నిర్మాణం 79 శాతం పూర్తయిందన్నారు. ప్యాకేజీ-3 లో గ్రావిటీ కాలువ ద్వారా సిద్దిపేట మండలం చిన్నగుండ వెల్లి నుండి తుక్కాపూర్ వరకు 15.82 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న కాలువ పనులు 52 శాతం పూర్తయ్యాయని, చెరువుల పునరుద్ధరణ మిషన్ కాకతీయలో భాగంగా డివిజన్ పరిధిలోని 619 చెరువుల ద్వారా 28 వేల114 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడిందని, 421 చెరువుల పునరుద్ధరణ పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 2021 నుండి 2025 వరకు గత 5 ఏళ్లలో కాలువలు, చెరువుల మరమ్మతుల కోసం నిర్వహణ వ్యయం కింద 89.58 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. 7 కోట్ల 17 లక్షల అంచనా వ్యయంతో 3 చెక్ డ్యామ్‌ల నిర్మాణం ప్రగతిలో ఉందని, ఎత్తిపోతల నీరు విద్యుత్, మోటార్ల నిర్వహణ ఖర్చుల ప్రకారం అత్యంత ఖరీదైనది కాబట్టి ప్రతి చుక్కను పొదుపుగా వాడాలని రైతులకు కీలక సూచనలతో పాటు జాగ్రత్తలు తెలియజేశారు. కాలువల ద్వారా నీటిని విడుదల చేసే సమయంలో రైతులు స్వయంగా గేట్లను ఆపరేట్ చేయకూడదని, దీనివల్ల కాలువ కట్టలు తెగే ప్రమాదం ఉందని, పైపుల దగ్గర వాల్వ్‌లను పగలగొట్టడం, అక్రమ కనెక్షన్లు తీసుకోవడం వంటివి చేయకూడదన్నారు. చెరువుల్లో గుర్రపు డెక్క పెరగడం వల్ల ఆక్సిజన్ తగ్గి చేపలు చనిపోతాయని, నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుందని, దీనిని తొలగించడంలో రైతులు సహకరించాలన్నారు. ప్యాకేజీ12 కోసం 2582 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 1863 ఎకరాల భూసేకరణ పూర్తయిందని, మిగిలిన 673 ఎకరాల సేకరణ జరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ తో పాటు రైతుల ఉమ్మడి కృషితోనే ఈ ప్రాజెక్టులు విజయవంతం అవుతాయని, సమిష్టి కృషి తో పని చేస్తూ పెండింగ్ పనుల పూర్తికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీమతి కవిత, డిఈఈలు శిరీష, శ్రీనివాస్, దయాకర్, ప్రతాప్ రెడ్డి, రోహిత్, ఏఈఈలు నిఖిల్, ఆస్మా, ఉదయ్, శ్రీనివాస రావు, సిద్దిపేట, గజ్వేల్ ఇరిగేషన్ డివిజన్ల క్షేత్రస్థాయి సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో పాటు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎల్లారెడ్డిపేట సర్పంచ్ రమేష్, కాన్గల్ సర్పంచ్ సత్తయ్య, స్థానిక ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కోమటిపల్లిలో రైల్వే సొరంగ మార్గం

**మొదటిపేజీ తరువాయి..**

చెక్ పెట్టేందుకు రైల్వే శాఖ భూగర్భ సొరంగం మార్గం నిర్మించారు. దీంతోపాటు సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట-బలార్షా, కాజీపేట- విజయవాడ సెక్షన్‌లో రైళ్ల రద్దీకి అనుగుణంగా 421 కిలో మీటర్ల



మూడో లైన్‌ను ఏర్పాటు చేశారు. గ్రాంట్ ట్రంక్ రూట్‌లో ఢిల్లీ-సికింద్రాబాద్, విజయవాడ సెక్షన్‌లో రైళ్ల రద్దీని తగ్గించేందుకు రైల్వేశాఖ దాదాపు 12 ఏళ్ల కాలంలో దాదాపు రూ.4015 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసింది. ఈ రెండు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించి జాతికి అంకితం చేస్తారని రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, మఫ్టీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. మోదీ భారీ బహిరంగ సభకు నగర యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సభకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై మల్కాజిగిరి డిసిపి సుమతి కీలక వివరాలను వెల్లడించారు. సభను ప్రశాంతంగా నిర్వహించేందుకు సుమారు 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

భద్రతా కారణాల దృష్ట్యా సభా ప్రాంగణంలోకి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించారు. బహిరంగ సభ దృష్ట్యా.. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9 గంటల వరకూ పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని సీపీ స్పష్టం చేశారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రోడ్లపై ఎక్కడైనా వాహనాలను పార్క్ చేస్తే.. వాటిని వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేశామని, వాహనదారులు పార్కింగ్ స్థలాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ (ఖీఖీ) కోడ్‌లను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.

# 11 నుండి విద్యా వారోత్సవాలు

**మొదటిపేజీ తరువాయి..**

జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియం లో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు బారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ



కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్యా శాఖ కమిషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ , పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం..

నిజామాబాద్,మే9(ప్రజాజ్యోతి): నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఓ ఇసుక లారీ.. ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

# గంజాయి బ్యాచ్ పట్టివేత

నల్లగొండ,మే9(ప్రజాజ్యోతి): గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేసి వారి నుండి 104.5 కేజీల గంజాయి, ఒక లారీ, రెండు సెల్ ఫోన్లను నల్లగొండ పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురు ప్రధాన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం విజయవాడ నుండి హైదరాబాద్‌కు భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం రావడంతో కేతేపల్లి ఎస్ఐ సతీష్ పోలీసు సిబ్బంది, క్లూస్ టీమ్‌తో కలిసి కొర్లపహాడ్ టోల్ ప్లాజా సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రీన్ కలర్ అశోక్ లేలాండ్ లారీని ఆపి





తనిఖీ చేయబోతుండగా లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు వాహనం దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని సోదాలు జరుపగా గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయన్నారు. నిందితులను జమ్ముకాశ్మీర్‌కు చెందిన పరంవిర్ సింగ్ అలంబుగా, మహారాష్ట్రకు చెందిన షా ఆలం పర్వేష్ ఆలం అన్సారిగా గుర్తించినట్లు తెలిపారు. అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, నకిరేకల్ సీఐ హరిబాబు, కేతేపల్లి ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది బి.వెంకటేశ్వర్లు, బి.వెంకట కృష్ణ, స్వామి, వెంకన్న, బాసిత్లను ఎస్పీ అభినందించారు. ఇదిలావుంటే నల్లగొండ జిల్లా కేంద్రంలో గంజాయి అమ్మకాలు చేస్తున్న ముఠాను అరెస్టు చేసి వారి నుండి 300 గ్రాముల గంజాయి, రెండు బైక్‌లు, రెండు సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం ఉదయం హైదరాబాద్ రోడ్‌లోని హౌజింగ్ బోర్డు కాలనీ వద్ద గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం వచ్చినట్లు తెలిపారు. టూటౌన్ ఎస్ఐ యర్రా సైదులు తన సిబ్బంది బాలకోటి, షకీల్‌తో కలిసి పర్యటిస్తున్న క్రమంలో నలుగురు వ్యక్తులు రెండు బైకులపై అక్కడ అనుమానాస్పదంగా నిలబడి ఉండడంతో వారిని విచారించేందుకు ప్రయత్నించగా పారిపోవడానికి యత్నించారన్నారు. వెంటనే అప్రమత్తమై వారిని చేదించి ముగ్గురిని అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి పరారైనట్లు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967